# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 19 జనవరి 2024 16 పేజీలు


## పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి



2లో...



2 లో..

# టెట్ పరీక్షపై.. టెన్షన్

- పరీక్ష వద్దంటున్న ఉపాధ్యాయ సంఘాలు
- అంతర్గత పరీక్షలకు మొగ్గు
- టెట్ నిర్వహిస్తే ఉద్యమిస్తాం
- విద్యాశాఖకు సవాలుగా మారిన సమస్య

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:**
ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహణపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఒక వైపు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, మరో వైపు ఉపాధ్యాయులు టెట్ పరీక్ష నిర్వహణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. 2012 తరువాత నియమితులైన ఉపాధ్యాయుల్లో టెట్ పరీక్ష అంటేనే టెన్షన్ మొదలైంది. ఇప్పటికే పదోన్నతులు రాక ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నారు. టెట్ పరీక్ష పాసైతేనే పదోన్నతులకు అవకాశం కలుగుతుందని ఎన్‌సిటిఇ పేర్కొనడంతో ఉపాధ్యాయుల్లో ఆందోళన మొదలైంది. ఈ సమస్య కొలిక్కి వస్తేనే పదోన్నతులు, మెగా డిఎస్సీ నిర్వహణకు అవకాశం ఉంటుంది. ఒకదానికొకటి అనుసంధానంగా ఉండడంతో సమస్య తీరేదెప్పుడో మెగా డిఎస్సీ నోటిఫికేషన్ ఎన్నడు జారీ అవుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. విద్యాశాఖ అధికారులకు సమస్య సవాలుగా మారింది. విద్యాశాఖ పరంగా ఏ ప్రక్రియను మొదలుపెట్టినా ముందుకెళ్లని పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వాలు సమస్యను సమస్యగానే ఉంచడంతో ప్రస్తుతం పరిష్కారానికి తెరపైకి తెచ్చినప్పటికీ అనేక కోణాల్లో ఆలోచించి అధికారులు నిర్ణయం తీసుకోవాల్సి వస్తుంది. ఇప్పటికే ఉపాధ్యాయ సంఘాల నాయకులు టెట్ పరీక్ష నిర్వహణ ససేమిరా అంటున్నారు. అర్హత పరీక్ష నిర్వహిస్తే ఉద్యమిస్తామంటున్నారు.

## గోదావరిఖనిలో తెల్ల కల్లు
# కల్లోలం





- ఇద్దరు యువకులు బలి
- ఒకటవ నెంబర్ డిపో సీజ్
- మృతులకు 20లక్షల నష్టపరిహారం చెల్లించాలి
- కాంగ్రెస్ పార్టీ, సిపిఐ నాయకుల డిమాండ్

2 లో..

**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖని ప్రాంతంలోని తెల్ల కల్లు డిపోలపై మరోసారి తీవ్ర అభియోగం పడింది. కల్తీ కల్లు తాగిన ఇద్దరు మృతి చెందారు. బుధవారం రాత్రి స్థానిక అడ్డగుంటపల్లిలో ఈ సంఘటన జరిగింది. ఈ ఘటనలో మామిడి రాజేష్, నవీన్ అనే ఇద్దరు కూలి పని చేసుకొని జీవించే వారు రాత్రి మృతి చెందారు. మృతులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, శవ పరీక్షలు నిర్వహించారు. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఈ ఘటనపై పలువురు రాజకీయ పార్టీల నాయకులు తీవ్రంగా స్పందించారు.

## సాగు పద్ధతిలలోని సాంకేతికతను
# రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



2లో...

**పెద్దపల్లి జిల్లా బ్యూరో/గోదావరిఖని, ప్రభాతవార్త:**
వ్యవసాయంలో వచ్చే నూతన సాగు పద్ధతులు, సాంకేతికతను రైతులు సద్వినియోగం చేసుకుంటూ అధిక లాభాలు సాధించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

## ఓటు హక్కు నమోదు
# మున్సిపల్ గ్రామీణ ప్రాంతాల్లో ప్రచారం చేయాలి

### జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



2 లో..

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఓటర్ నమోదు కార్యక్రమంపై గ్రామ పంచాయతీ, మున్సిపల్ ప్రాంతాల్లో మైక్ ద్వారా ఓటు హక్కు నమోదుపై విస్తృత ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఒక ప్రకటనలో తెలిపారు.

# గోదావరిఖనిలో తెల్ల కల్లు కల్లోలం

మొదటి పేజి తురువాయి..







కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతపల్లి ఎల్లయ్య, మహాంకాళి స్వామి, తిప్పారపు శ్రీనివాస్, సిపిఐ నాయకులు మద్దెల దినేష్, కె.కనకరాజులు సంఘటనను ఖండిస్తూ కల్తీ కల్లు తాగి మృతి చెందిన ఇద్దరి కుటుంబాలకు ఇరవై లక్షల రూపాయల చొప్పున నష్టపరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. కల్తీ కల్లు అమాయక పేద ప్రజలను బలి తీసుకుంటుందని, అధికారుల పర్యవేక్షణ లోపంతో కల్తీ కల్లు అమ్మకాలు విచ్చలవిడిగా గోదావరిఖనిలోని స్థానిక అడ్డగుంటపల్లి ఒకటో నెంబర్ కల్లు డిపోలో కల్తీ కల్లు తాగి ఇద్దరు యువకుల మృతి చెందారని వారు అన్నారు. అలాగే కల్తీ కల్లు తాగి ఇద్దరి చావుకు కారణమైన ఒకటో నెంబర్ కల్లు డిపో సొసైటీ సభ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎక్సైజ్ శాఖ, ఎక్సైజ్ విజిలెన్స్ అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేస్తున్నారని, కల్తీ కల్లు విక్రయించిన దుకాణంలో నమూనాలు సేకరించాలని, ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే దాడులు చేయడం, సీజ్ చేయడం తదనంతరం వదిలేస్తున్నారని విమర్శించారు. కల్లుదుకాణాలపై పర్యవేక్షణ కొరవడిందని, అధికారుల మధ్య సమన్వయ లోపం నెలకొందని అన్నారు. కల్తీ కల్లును అరికట్టడానికి తెలంగాణ స్టేట్ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో (టిఎస్ న్యాబ్) రంగంలోకి దిగాలని అన్నారు. కల్తీ కల్లు ఒక మాఫియాలా తయారైందని, కల్తీ కల్లు తాగే వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని, కిక్కు కోసం అల్ప్రాజోలం లాంటి రసాయనాలు కలుపుతున్న మాఫియా ఇంకో అడుగు ముందుకేసి ప్రమాదకరమైన క్లోరల్ హైడ్రేట్ డిపోలల్లో కలుతుపుతున్నారని అనేక ఆరోపణలు ఉన్నాయని అన్నారు. తయారీకి వాడే అల్రాజోలం లింక్ చైన్ను ట్రేస్ చేస్తోందని అన్నారు. అన్ని రకాలుగా టిఎస్ న్యాబ్ సమగ్ర విచారణ చేయాలని అన్నారు. కల్లు డిపో సొసైటీ సభ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వారిని కఠినంగా శిక్షించాలని, మృతి చెందిన యువకుల కుటుంబాలకు 20లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. అయితే కల్తీ కల్లు తాగి ఇద్దరు యువకులు మృతి చెం దిన సంఘటనపై కాంగ్రెస్ నాయకులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు.

## కేవీపీ రామచంద్రరావును కలిసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**మానకొండూర్, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు కేవీపీ రామచంద్రరావును హైదరాబాద్‌లో గురువారం మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

మొదటి పేజి తురువాయి..

- కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 18, ప్రభాతవార్త :** త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం సిరిసిల్ల పట్టణంలోని లహరి పంక్షన్ హాల్‌లో కరీంనగర్ పార్లమెంట్ స్థాయి నాయకుల సమావేశం జరిగింది. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎంపి బండి సంజయ్ పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. పార్లమెంట్ ఎన్నికలకు నాయకులు సిద్ధంగా ఉండాలని గతంలో కంటే ఎక్కువగా మెజారిటీ వచ్చేలా కృషి చేయలన్నారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకం కావాలని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి పోటీ చేయాలంటేనే వెన్నులో వణుకు పుడుతోందని ఆరోపించారు. ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్ మద్యనే పోటీ ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అద్యక్షులు ప్రతాప రామకృష్ణ, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి రాణి రుద్రమ, జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, పట్టణ అద్యక్షుడు నాగుల శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు నమోదుకై మున్సిపల్ గ్రామీణ ప్రాంతాల్లో ప్రచారం చేయాలి

మొదటి పేజి తురువాయి..

ఈనెల 22 వరకు ఓటరుగా పేరు నమోదు, మార్పులు, చేర్పులు,తొలగింపులకు ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు చేసుకోవచ్చని తెలిపారు.గ్రామాలు,పట్టణాల్లో ప్రజలు ఓటు సంబంధించిన వివరాలు బూత్ స్థాయ అధికారుల దగ్గర చూసుకోవాలని,ఓటర్ లిస్టులో పేరు లేని వాళ్లు జనవరి 1, 2024, జూలై 1, 2024, అక్టోబర్ 1, 2024 నాటికి 18 సంవత్సరాల వయస్సు నిండే వాళ్లు కూడా అడ్వాన్స్‌గా ఫారం 6 ధ్వారా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని తెలిపారు.ఓటర్ లిస్టులో పేరు ఉండి చనిపోయిన వారి వివరాలు ఫారం 7 లో పూర్తి సమాచారంతో తొలగించాలని తెలియజేశారు.ఫారం 8 ద్వారా పేరు సరి చేయడం,ఫోటో సరి చేయడం,పోలింగ్ స్టేషన్ మారడం,అసెంబ్లీ మారడంలకు ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.అదే విధంగా ఫారం 8 ధ్వారా వికలాంగుల ఓటర్లకు సంబంధించి వారి వివరాలు,80 సంవత్సరాలు దాటి నడవలేని స్థితిలో ఉన్న వాళ్లు బిఎల్‌వోల ద్వారా ఫ్లాగ్ చేయవలసిందిగా ప్రజలందరికీ అవగాహన కల్పించవలసిందిగా కోరనైనది.అదే విధంగా ప్రత్యేక ఓటరుగా నమోదు కార్యక్రమం క్రింద వచ్చే శనివారం,ఆదివారం అనగా జనవరి 20,21, 2024 తేదీల యందు అన్ని పోలింగ్ స్టేషన్‌ల యందు బూత్ లెవల్ అధికారులు ఉదయం నుండి సాయంత్రం వరకు అందు బాటులో ఉంటారని,కావున ప్రజలు ఈ అవకాశం సద్వి నియోగం చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా విక లాంగుల ఓటర్లు, నడవలేని పెద్దవారు ముఖ్యంగా 80 సంవత్సరాలు దాటిన ఓటర్లను తప్పనిసరిగా ఫారం 8 ద్వారా ఫ్లాగ్ చెయ్యడం కోసం వివరాలు తీసుకొని, యాప్ నందు నమోదు చేయించాలని కలెక్టర్ పేర్కొన్నారు.



# టెట్ పరీక్షపై టెన్షన్

(మొదటి పేజీ తరువాయి..)

విద్యాహక్కు చట్టం, కోర్టు ఆదేశాలతో తప్పనిసరిగా టెట్ నిర్వహించాల్సి వస్తుంది. ఈ క్రమంలో 2012 తరువాత నియామకైన ఉపాధ్యాయులు మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అవసరమైతే ఉద్యమాలను చేపట్టేందుకైనా వెనుకాడే సమస్య లేదంటున్నారు. అంతర్గత పరీక్షలు నిర్వహించాలే తప్ప కొత్త వారితో కలిసి టెట్ పరీక్ష రాయాలనడం ఎంత మేరకు సమంజసమంటున్నారు. సర్వీస్‌లో ఉన్న వారికి అర్హత పరీక్ష తప్పనిసరి చేయడం అన్యాయమంటున్నారు. దీంతో అధికారులు అయోమయంలో పడ్డారు. ఉపాధ్యాయ సంఘాల నుండి వ్యతిరేకత వస్తుండడంతో అధికారులు దృష్టిసారించారు. టెట్ తప్పనిసరి అనుకుంటే కొత్త వారితో కాకుండా సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు అంతర్గత పరీక్షలు నిర్వహించాలని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరుతున్నారు. ఈ అంశాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు 2012 తరువాత నియామకమైన ఉపాధ్యాయులు అంటున్నారు. కోర్టుకు వెళ్లేందుకు కూడా సిద్ధమవడంతో విద్యాశాఖ సమస్యపై కసరత్తు చేస్తుంది. టెట్ అర్హత సాధిస్తేనే సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇచ్చేందుకు సాధ్యపడుతుందని ఈ మేరకు కేంద్రం నిబంధన విధించిన సంగతి తెలిసిందే. ఉపాధ్యాయుల పోస్టుల ఖాళీల వివరాలు సైతం పదోన్నతులతో ముడిపడి ఉంది. ఈ క్రమంలో మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల అవుతుందా అనే సందేహం వ్యక్తమవుతుంది. ప్రభుత్వం మాత్రం మెగా డిఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని ప్రకటించడంతో నిరుద్యోగులు సంతోషంగా ఉన్నారు. కానీ కోర్రీలు ఉండడంతో నిర్దేశించిన సమయంలో నోటిఫికేషన్ వస్తుందా అనేది సందేహంగానే ఉంది. కేంద్ర ప్రభుత్వం 2010లో విద్యా హక్కు చట్టాన్ని తీసుకువచ్చింది. సదరు చట్టం ప్రకారం టెట్ ఉత్తీర్ణులైన వారే ఉపాధ్యాయులుగా పనిచేయాల్సి ఉంటుంది. అంతే కాకుండా పదోన్నతి పొందే వీలుంటుంది. ఈ క్రమంలో నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్ 2012లో ఉత్తర్వులు జారీ చేసింది. అంతకు ముందు టెట్‌తో పని లేకుండానే ఉపాధ్యాయుల నియామకం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగింది. టెట్ తప్పనిసరి నుండి మినహాయించారు. 2022 వరకు అదే పద్ధతి కొనసాగుతూ వచ్చింది. ప్రస్తుతం పదోన్నతుల ప్రక్రియ ప్రారంభించగానే టెట్ పరీక్ష తిరిగి తెరపైకి వచ్చింది. పరీక్ష నిర్వహించడం విద్యాశాఖకు తప్పనిసరి అయింది. ప్రభుత్వ పాఠశాలల్లో వేల సంఖ్యలో ఉపాధ్యాయులు ఉన్నారు. దీంతో తిరిగి సమస్య మొదటికొచ్చింది. టెట్ తప్పనిసరిగా రాయాలంటే సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు సవాలుగా మారింది. అన్ని సబ్జెక్టులపై అవగాహన ఉంటే తప్ప టెట్ పరీక్షలో ఉత్తీర్ణులు కావడం కష్టం. ప్రస్తుతం ఉపాధ్యాయ అర్హత పరీక్షకు ఎక్కువ శాతం మంది యువకులు సిద్ధమవుతున్నారు. వారితో సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులు పోటీ పడడం కష్టసాధ్యం. అర్హత మార్కులు కూడా ఎక్కువగా ఉండడంతో మరింత ఇబ్బందిగా మారింది.

## సాగు పద్ధతిలలోని సాంకేతికతను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మొదటి పేజి తురువాయి..

గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అంతర్గాం మండలటంలోని పెద్దంపేట గ్రామంలో డ్రోన్ పరికరాన్ని ప్రారంభించిన అనంతరం డ్రోన్ పరికరం ద్వారా మార్త రాములు వరి పొలంలో చేసిన ఎరువుల పిచికారి విధానాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాటడుతూ రోజు రోజుకు పెరుగుతున్న కూలీల కొరత కారణంగా రైతులు అధునాతన సాంకేతిక వైపు మల్లాలని, దీని వల్ల ఖర్చు, సమయం రెండు తగ్గుతాయని, సాంకేతికతను వినియోగిస్తూ అధిక లాభాలు పొందే విధంగా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. డ్రోన్ పరికరం వినియోగం, ఇతర వివరాల కొరకు పల్లె రాజు ఫోన్ నెంబర్ 9059960245 నందు సంప్రదించాలని తెలిపారు. దీని ద్వారా ఒక ఎకరం సంబంధించి ఎరువులు, విత్తనాలను 10 నుంచి 15 నిమిషాల వ్యవధిలో చల్లడం పూర్తి చేయవచ్చని తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయాధికారి ఆది రెడ్డి, మండల వ్యవసాయాధికారి బి.రాంబాబు, తహశీల్దార్, ఎంపిడిఓ, ఎఈవో, సర్పంచ్, ఎంపిటిసి, సంబంధిత అధికారులు, రైతులు తదితరులున్నారు.



## మృతి చెందిన పలువురి కుటుంబాల పరమార్శ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** గంభీరావుపేట మండలంలో మృతి చెందిన మృతుల కుటుంబాలను నాస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు గురువారం పరమార్శించారు. మండల పరిధిలోని నర్మాల మాజీ సర్పంచ్ ద్యానబోయిన అంజయ్య తల్లి, వార్డు సభ్యురాలు బాలలక్ష్మి తల్లి, గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యుడు లక్కిరెడ్డి రాజిరెడ్డి తండ్రి లింగారెడ్డి ఇటీవల మరణించగా వారి కుటుంబాలను పరమార్శించి మృతుల చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఆయా వారి కుటుంబాలను ఓదార్చి వారికి మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, మండల అధ్యక్షులు పావగారి వెంకటస్వామిగౌడ్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



## దాడి కేసులో నిందితుడి మూడేళ్ల జైలు శిక్ష

**- రూ.5 వేలు జరిమాన**

**కోనరావుపేట,ప్రభాతవార్త:** దాడి కేసులో నిందితుడైనా చల్లా రాజిరెడ్డికి మూడేళ్ళ జైలు శిక్షతో పాటు రూ.5 వేల జరిమానను విధిస్తూ సిరిసిల్ల ప్రిన్సిపల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ప్రవీణ్ తీర్పును వెల్లడించారని ఎస్సై డి.అంజనేయులు పేర్కొన్నారు.గురువారం ఆయన వివరించిన వివరాల ప్రకారం.. కోనరావుపేట గ్రామానికి చెందిన రాస నారాయణరెడ్డి అదే గ్రామానికి చెందిన చల్లా రాజిరెడ్డికి అప్పుగా రూ.5 వేలు 2016 జూన్‌లో అందజేసినట్లు తెలిపారు. నారాయణరెడ్డిడ ఇచ్చిన అప్పు డబ్బులు తిరిగి ఇవ్వాలని చల్లా రాజిరెడ్డిని అడుగగా రేపు మాపు అని మాట దాట వేస్తూ వచ్చాడని తెలిపారు. నారాయణరెడ్డి తిరిగి 2016 ఆగష్టు 23న చల్లారాజిరెడ్డి దగ్గరకు వెళ్లి డబ్బులు అడుగగా నెట్టవేయడంతో కిందపడియాడని అన్నారు.ఈ ఘటనలో నారాయణరెడ్డి చేతికి, తుంటిలో గాయంలో కావడంతో ఈ విషయం కాస్త నారాయణ రెడ్డి కొడుకు రాజుకు సమాచారం అందించారని అన్నారు. దీంతో రాజు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్సై రమేష్‌నాయక్ కేసు నమోదు చేసి,సాక్షులను విచారించి, కోర్టులో చార్జీట్ దాఖలు చేశారని అన్నారు. ప్రాస్యూషన్ తరుపున పీపీ చలుమల సందీప్ వాదించగా కోర్టు మానిటరింగ్ ఎస్సై శ్రీకాంత్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ భూక్య మోహన్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారని అన్నారు. కేసు పూర్వపరాలను పరిశీలించిన జడ్జీ ప్రవీణ్ నేరం రుజువుకావడంతో నిందితుడైనా చల్లా రాజిరెడ్డికి మూడు ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.5 వేలు జరిమాన విధించడమైనదని ఎస్సై డి.అంజనేయులు వెల్లడించారు.

# విద్యుత్ మోటార్ దొంగిలించిన వ్యక్తుల అరెస్టు





**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** జగిత్యాల మండలం,రాయికల్, బీర్‌పూర్, మెట్‌పల్లి మండలాల్లో జిల్లాల్లో వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ మోటార్ల దొంగతనాలకు పాల్పడుతున్న నిర్మల్ జిల్లా కడెం మండలం పెద్దూరుకు చెందిన చిన్నమనేని మహేష్,బసగుట్ట నవీన్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపిన జిల్లా అదనపు ఎస్పీ ప్రభాకర్‌రావు.వీరి వద్ద 22 మోటార్లు,మోటార్లు విప్పడానికి ఉపయోగించే 5 పానాలు, వైర్లు కత్తిరించడానికి వినియోగించే రెండు కట్టర్లు, ఒక కారు స్వాధీనం. సమావేశంలో డిఎంపి వెంకటస్వామి, రూరల్ సిఐ ఆరిఫ్ అలీఖాన్, ఎస్సై సుధాకర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా తయారీ స్థావరాలపై ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారుల మెరుపు దాడులు

**జమ్మికుంట, ప్రభాత వార్త:** చట్ట విరుద్ధంగా నాటు సారా తయారు చేయడం, అమ్మడం, అందుకు సంబంధించిన ముడిసరుకు నిలువ ఉంచుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సిఐ కె. నాగేశ్వర్ రావు హెచ్చరించారు. జమ్మికుంట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎక్సైజ్ పాస్‌పోర్ట్ సిఐ కె. నాగేశ్వర్ రావు మాట్లాడుతూ గురువారం ఉదయం 10 గంటల సమయంలో ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామంలో జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ కరీంనగర్ సిఐ కె. నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో నాటు సారా తయారీ స్థావరాలపై జరిగిన దాడులలో సిరిసేడు గ్రామానికి చెందిన దుగ్యాల పరమేష్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నాటు సారా తయారీ స్థావరానికి ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ దాడిని గమనించి నిందితుడు దుగ్యాల పరమేష్ పరారు కాగా నేర స్థలంలో 20 లీటర్ల నాటు సారా స్వాధీన పర్చుకోగా 375 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో ఎస్ఐ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ మోసిన్, ఎక్సైజ్ కానిస్టేబుల్ కుమార్, మాధవి, ఖాసింది, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే సంజయ్

**కోరుట్ల, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని రోగులకు పరామర్శించి, రోగులకు అందుతున్న సేవలను, చికిత్సలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించి, మౌళిక వసతులపై సూపరెండెంట్‌తో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోరుట్ల ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేశామని, ఆస్పత్రి ప్రాంగణమంతా పరిశుభ్రతతో ఉందన్నారు. ఆస ్పత్రికి వచ్చే రోగుల సంఖ్య పెరిగిందని, డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా డయాలసిస్ రోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. గతంలో ప్రారంభించిన వంద పడకల ఆస్పత్రి పనులు ఈ నెల చివరి వరకు పూర్తి చేసి ఇస్తారని, ఆస ్పత్రిలోని అన్ని శాఖలను ప్రారంభించుకుందామన్నారు. ప్రభుత్వ ఆస ్పత్రిలో మెరుగైన వైద్యసేవలు అందించబడుతున్నాయని, కోరుట్ల నియోజకవర్గ ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, కౌన్సిలర్లు, ఆస్పత్రి సూపరెండెంట్, వైద్యులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**చందుర్తి, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ సినీ నటుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి వేడుకలను చందుర్తి ప్రాథమిక పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వికృతి లక్ష్మినారాయణ ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తెలుగు ప్రజలకు ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, మమత, స్వప్న, శైలజ, భూ జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## గుండెపోటుతో వ్యక్తి మృతి... ఆర్థిక సాయం అందజేసిన గ్రామ పంచాయితీ



**మల్లాపూర్ - ప్రభాతవార్త :** మల్లాపూర్ మండలంలోని వెంపల్లి గ్రామానికి చెందిన ఏనుగు సంజీవ్‌రెడ్డి(40) గుండెపోటుతో గురువారం మృతిచెందగా గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిట్ల సరోజన, ఉపసర్పంచ్ తిరుపతి, ఎంపిటిసి భూమి రాజేందర్, వార్డు సభ్యులు జహిందర్, మహేష్, దివ్య గంగాధర్, రూప గంగాధర్, మనస్విని గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అంజేత



**రామగిరి-ప్రభాతవార్త :** రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన ఆసం శంకర్(38) అనారోగ్యంతో కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన సింగరేణి ఉద్యోగి రేండ్ల కుమారస్వామి గురువారం వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం అంత్యక్రియల కోసం ఐదువేలు ఆర్థిక సహాయం అందజేశారు.

## టాటా ఏసీ వాహనం ఢీ కొట్టిన ఘటనలో రైతు దుర్మరణం

**బొమ్మనపల్లి గ్రామంలో విషాద చాయలు, రోదించిన గ్రామస్థులు**



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** రోజు వారి లాగే తన వ్యవసాయ వనులు ముగించుకొని ఇంటికి తిరిగి వస్తున్న రైతును టాటా ఏసీ గూడ్స్ వాహనం వెనుక నుండి బలంగా ఢీకొట్టగా రైతు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో గురువారం రోజున ఉదయం సమయంలో జరిగింది. స్థానికులు, పోలీసులు, మృతుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మేడుదుల కొమురమల్లు (52) అనే రైతు తన వ్యవసాయ పనులను ముగించుకొని ఎప్పటిలాగే తన ద్విచక్ర వాహనం టీవీఎస్ ఎక్సెల్‌పై ఇంటికి తిరిగి వస్తుండగా బొమ్మనపల్లి గ్రామ శివారులో గల ఒడెల గుట్ట దగ్గరలో గల రహదారిపై హుస్నాబాద్ నుండి టీఎస్ 24 టీఏ 1674 నెంబర్ గల టాటాఏసీ గూడ్స్ వాహనం అతి వేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి కొమురమల్లును ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతుడి భార్య అయిన మేడుదుల కొమురవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బండి రాజేష్ తెలిపారు. గ్రామంలో అందరితో కలువుగోలుగా ఉండే కొమురమల్లు మరణ వార్త విన్న గ్రామస్థులు హృదయ విధారంగా రోదించిన తీరు పలువురిని కంటతడి పెట్టించింది. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని యాదవ సంఘం నాయకులు కోరుతున్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా అర్హులైన వారు లబ్ది పొందేలా అవగాహన కల్పించాలి

**- ఆదర్శ రైతు మల్లికార్జున్ రెడ్డి లాంటి విద్యావంతులు ఎందరికో ఆదర్శం కావాలి**

**- ప్రధాని నరేంద్రమోడి**

చొప్పదండి ప్రభాతవార్త:



ఉన్నత విద్యను అభ్యసించినప్పటికి స్వగ్రామంలో వ్యవసాయంపై మక్కువ చూపే అదర్శ రైతు మల్లికార్జున్ రెడ్డి లాంటి వారు యువత కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్దిపొందేలా యువతకు కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించాలని భారతదేశ ప్రధాని నరేంద్రమోడి అన్నారు. గురువారం వికసిత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని న్యూఢిల్లీ నుండి వర్చువల్‌గా పాల్గొని లబ్దిదారులతో మాట్లాడారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ చొప్పదండి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో డైరెక్టర్ మినిస్ట్రి ఆఫ్ హోం ఆఫైర్స్ యోగేష్ మోహన్‌దీక్షిత్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిలతో ఎంపి పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాళ్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్రమోడి కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొని తెలంగాణ రాజస్థాన్ హర్యానా, మేఘాలయ, మహారాష్ట్ర, రాష్ట్రాలకు చెందిన వారితో మాట్లాడుతూ వారి అభిప్రాయాలను అడిగి తెల్సుకున్నారు. మొదటగా చొప్పదండి మండల పరిధిలోని పెద్దకుర్మపల్లి గ్రామానికి చెందిన ఆదర్శ రైతు మల్లికార్జున్ రెడ్డితో ప్రధానమంత్రి మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించి కార్పోరేట్ సంస్థలో మంచి ఉద్యోగాన్ని వదులుకుని స్వంత గ్రామంలో వ్యవసాయం చేస్తున్న మల్లికార్జున్ రెడ్డి ఎంతోమందికి అదర్శమని ప్రధాని అభివర్ణించారు. అనంతరం ప్రధానమంత్రి యోజన పథకాలు కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా పొందిన లబ్దిని గురించి వివరాలను మల్లికార్జున్ రెడ్డి నిర్వహిస్తున్న ఇంటిగ్రేటేడ్ ఫార్మింగ్ వివరాలను అడిగి తెల్సుకున్నారు. విశ్వ విద్యాలయాల్లో నిర్వహించే సెమినార్ల ద్వారా మల్లికార్జున్ రెడ్డి లాంటి వారు యువతకు స్వయం అభివృద్ధి పథకాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని విన్నవించారు. వ్యవసాయం భర్తకు చేదోడుగా నిలుస్తున్న మల్లికార్జున్ రెడ్డి బార్య లాంటి వారు భారత నారీ శక్తులని అభివర్ణించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం ద్వారా కల్పిస్తున్న పలు పథకాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్దిదారులకు చేర్చడంతో పాటు పథకాల గురించి అవగాహన కల్పించే దిశగా ప్రారంభించిన వికాసిత్ భారత్ సంకల్ప యాత్ర అనుకున్న లక్ష్యాలను చేరుకోగలిగిందని అన్నారు. ఈ సంకల్ప యాత్రను పిబ్రవరి 2024 లో కూడా కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, ఎంపిపి చిలుక రవీందర్, డైరెక్టర్ మినిస్ట్రి హోం ఆంఫైర్ యోగేష్ మోహన్‌దీక్షిత్, పార్లమెంటు సభ్యులు బండి సంజయ్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఎల్‌డిఎం ఆంజనేయులు, సంక్షేమశాఖ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి లలితదేవి, పిడి మెప్మా రవీందర్, ఎన్ఐఒ శ్రీరాములు, వార్డు కౌన్సిలర్లు కొట్టె అశోక్, మాదూరి శ్రీనివాస్, రాజన్నల ప్రణీత రాజు, మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్, బ్యాంకు అధికారులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## గొల్లపల్లిలో భారత్ వికాస్ సంకల్ప యాత్ర

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం గొల్లపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో గురువారం భారత వికాస్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు హజరై కేంద్ర ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. అంతేకాకుండా చిన్నారులకు అన్న ప్రాసన, అక్షరాభాస్యాలను నిర్వహించారు. ముఖ్యంగా తల్లులకు మిల్లెట్స్‌తో పాటు పిల్లల పోషణ ఎదుగుదలస్తాయి వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మల్యాల అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాజశ్రీ, వైద్య సిబ్బంది రాధ, శైలజ, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు.

## దేవునిపై విశ్వాసంతో ఉంటే సకాలం సిద్దిస్తాయి

**- దైవజనులు ప్రవక్తా డా. థామస్**

చొప్పదండి ప్రభాతవార్త:




దేశం లోని ప్రజలందరూ దేవునిపై విశ్వాసంతో ఉంటే సకాలం సిద్దించి తీరుతాయని దైవజనులు ప్రవక్తా డా. థామస్, బిషప్ గుండేటి శాంతి కుమార్‌లు అన్నారు. ఈ మేరకు పట్టణంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్‌హల్‌లో నిర్వహించిన క్రీస్తు వాగ్దాన పండుగలో పాల్గొని మాట్లాడారు. దేశంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ప్రజలు మంచి నమ్మకం, ఆత్మవిశ్వాసం, సంకల్పం కలిగి ఉండి ముందడుగు వేస్తే వారు అనుకున్న విజయాలకు చేరువ అవుతారని పేర్కొన్నారు. ఈ వాగ్దాన పండగకు పలు జిల్లాల నుండి వందలాది మంది పాల్గొని ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడింట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండలశాఖ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అద్యక్షులు పురం రాజేశం, గంగయ్య, మత్తయ్య, సిమోను, అనిల్, గోపి, అనంద్, యోనా, మనోజ్, జాన్, ప్రణీత్, హరీష్, సాయి, వినయ్, అబ్రహం, శేఖర్, సంపత్, బాబు, సాగర్, ప్రశాంత్, రవి, పేతురు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలను విడుదల చేయాలి

**- ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్**

చొప్పదండి ప్రభాతవార్త:



రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలను ఫీజ్ రియంబర్స్‌మెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ అన్నారు. విద్యార్థులకు రావల్సిన ఐదు కొట్లకుపైగా బకాయిలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం స్పందించి ఉపకార వేతనాలను పీజు రియంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని లేకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.

## జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడాకారులకు సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:




కేంద్ర ప్రభుత్వ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో జాతీయ రాష్ట్రస్థాయి క్రీడ పోటీలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను సన్మానించాలని ప్రధానమంత్రి నరేంద్రమోడి సూచనల మేరకు పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. ఈ మేరకు ఎస్‌జిఎఫ్ జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో రాష్ట్ర జట్టుకు ప్రాతినిథ్యం వహించి రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలో బ్రాంజ్ మెడల్ సాధించిన విద్యార్థులు బుర్ర వైష్ణవి, రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో బ్రాంజ్ మెడల్ సాధించిన ఎ. సౌమ్యలను డైరెక్టర్ మినిస్ట్రి ఓమ్ అఫైర్స్ యోగేష్ మోహన్ దీక్షిత్ ఎస్‌బిఐ బ్యాంకు జనరల్ మేనేజర్ దేబాసిస్ అభినందించి సన్మానించారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమురోజు కృష్ణను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, ఎస్‌ఎంసి చైర్మెన్ మమత తదితరులు అభినందించారు.

## డి-89 కాలువకు గండి

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామ శివారులో ఉన్న డి-89 కాలువకు గండి పడడంతో స్థానిక రైతు ముద్దసాని రమేష్ ఎంపిపి చిలుక రవీందర్‌కు విషయాన్ని తెలుపగా ఎస్ ఆర్‌ఎస్‌పి అధికారులతో మాట్లాడి సంఘటన స్థలానికి చేరుకుని గండిపడిన కాలువను వారు పరిశీలించారు. తక్షణమే మరమ్మత్తులను చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఆర్‌ఎస్‌పి ఎ.ఇ. మౌనిక, ఎఇఇ ప్రసన్న కుమార్, లస్కర్ మ్యాకల కొమురయ్య, పలువురు రైతులు పాల్గొన్నారు.

## చొప్పదండి ఎమ్మెల్యే సత్యంను కలిసిన మైనార్టీ నాయకులు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రంలో చెందిన పలువురు మైనార్టీ నాయకులు గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను మర్యాదపూర్వకంగా కలిసి మైనార్టీల సంక్షేమానికి వారి అభ్యర్థనను సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మల్యాల కాంగ్రెస్ అధ్యక్షులు పట్టకం వినయ్ కుమార్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు వెంకటేష్, మైనార్టీ నాయకులు షేక్ బాబు, అబ్దుల్ కరీం, అజీమ్ ఖాన్, షేక్ జాఫర్, సాజిద్, సల్మాన్ ఖాన్ పాల్గొన్నారు.

## క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ప్రిన్సిపాల్

చొప్పదండి ప్రభాతవార్త:

ప్రభుత్వ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాలెండర్‌ను చొప్పదండి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ ఎ. లక్ష్మణ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాలెండర్ మానవ దైనందిన జీవితంలో క్రీయశీలక పాత్రను పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యాక్షులు ఆవుల ఐలయ్య, నాయకులు కనుకయ్య, రాజేశం, కొండయ్య, మనోహర్, స్వామి, భరణి, సబితరాణి, రాజమౌళి, రాజశేఖర్, రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## స్వర్గీయ నందమూరి తారక రామారావు 12వ వర్ధంతి

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండల కేంద్రంలో స్థానిక అంగడి బజార్‌లోని తెలుగుదేశం పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు సర్గీయ నందమూరి తారక రామారావు 12వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గడ్డమీది నర్సయ్యగౌడ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కరుణాచారి, మల్లేశంగౌడ్, పరమేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలోని టిఎస్‌డబ్ల్యూఆర్ అగ్రికల్చర్ కళాశాలలో బిఎస్సీ (ఆనర్స్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి మూడవ దశ కౌన్సిలింగ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ జగిత్యాలలోని మహిళా అగ్రికల్చర్ కాలేజి టిఎస్ఎంసెట్ 2023లో అర్హత సాధించిన బైపిసి స్ట్రీమ్ మాత్రమే) ధరఖాస్తుదారులందరిని జనవరి 20, 2024న శనివారం హైదరాబాద్‌లోని టిఎస్‌డబ్ల్యూఆర్ఇఎస్ హెడ్ ఆఫీసులో జరిగే మూడవ దశ కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని ఆహ్వానిస్తుంది. అడ్మిషన్ కోరుకునే ఆసక్తిగల మహిళా అభ్యర్థులు సంబంధిత పత్రాల (అన్ని అకాడమిక్, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, పాస్‌పోర్టు ఫోటోలు మొదలైనవి) ఒరిజినల్, ఫోటో కాపీలతో సమయానికి రిపోర్ట్ చేయాల్సిందిగా కళాశాల ప్రిన్సిపల్ డా. గోలి శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాల కొరకు రజిని, టిఎస్‌డబ్ల్యూఆర్ అగ్రికల్చర్ కళాశాల, జగిత్యాల 8142747880 నంబర్‌లో సంప్రదించండి.

## విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేత

బుగ్గారం,ప్రభాతవార్త :




బుగ్గారం మండలం వెల్గొండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు దాతలు 36000 విలువ గల స్పోర్ట్స్ డ్రెస్‌లు విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు సాంబమూర్తి, కిరణ్‌కుమార్, షకీల్, కొండల్‌రెడ్డి, కళ్యాణ్, వంశీకృష్ణ, దాతలు చెట్ల మోహన్, సుంకం శెట్టి రాజేంధర్, యాతం మహేష్, పూర్వ విద్యార్థులు వెంకటేష్, రాజేష్, మోహన్, వెంకటేష్, రాజేష్, శేఖర్ పాల్గొన్నారు.

## కళాశ్రీ 2024 క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాలకు చెందిన కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ అధినేత గుండేటి రాజు రూపొందించిన 2024 నూతన సంవత్సర పాటు క్యాలెండర్‌ను గురువారం రోజున శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకుడు సౌమిత్రి వేణుమాధవ చార్య స్వహస్తల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుండేటి రాజును ఆలయ అర్చకులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్, వ్యాపారవేత్త చెట్ల చంద్రశేఖర్, పంజాల తిరుపతిగౌడ్, వడ్లకొండ అరుణశ్రీ, తదితరులు పాల్గొన్నారు.



## ఆదాయపు పన్ను రద్దుకు పెన్షనర్ల పోస్ట్‌కార్డుల ఉద్యమం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లను ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు చేయాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం పదవి విరమణ చేసిన ఉద్యోగులను, ఉపాధ్యాయులను ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు కోరుతూ తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా, డివిజన్, మండల శాఖల తమ పెన్షనర్స్ అసోసియేషన్‌ల ప్రతినిధులు జిల్లా కేంద్రంలో సమావేశమై ప్రధానమంత్రికి పోస్టుకార్డులపై వినతులు రాసి ధరూర్ క్యాంపులో ఉన్న పోస్టు ఆఫీసుకు వెళ్లి పోస్టల్ డబ్బాలో పోస్ట్‌కార్డులు వేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పెన్షనర్స్ ప్రధానకార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహా అధ్యక్షుడు పి. హన్మంత్‌రెడ్డి, ఉపాధ్యాక్షులు వి. ప్రకాష్‌రావు, ఎండి యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పుప్పాల అశోక్‌రావు, సత్యనారాయణ, మహిళా కార్యదర్శి బొబ్బాటి కరుణ, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి. రాజేశ్వర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి గంటేడి రాజ్‌మోహన్, ఉపాధ్యాక్షుడు సైఫోద్దీన్, మల్యాల అధ్యక్షుడు ఎండి యాకూబ్, ధర్మపురి అధ్యక్షుడు కె. గంగాధర్, కార్యదర్శి గంగరెడ్డి, మెట్‌పల్లి అధ్యక్షుడు గంగాధర్, కార్యదర్శి రాయల్, నాయకులు దేవేంధర్‌రావు, భీమయ్య, నారాయణ, మధుసూదన్‌రావు, సయ్యద్ యూసుఫ్, మురళీంధర్, ప్రసాద్, శ్రీనివాస్, హన్మండ్లు, ఎండి ఎక్బాల్, నర్సయ్య, జిల్లా, డివిజన్, మండలాల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఒడ్డెర కాలనీ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ధరూర్ బ్రాంచి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం జగిత్యాల రూరల్ మండలం వడ్డెర కాలనీ గ్రామం నందు గ్రామ ప్రజలకు బ్యాంకులో ఉన్నటువంటి ఇన్సూరెన్స్‌లో గురించి రుణాల గురించి డిజిటల్ లావాదేవీల గురించి విభూది బ్రదర్స్ కళాజాత వారు మ్యాజిక్ షో ద్వారా చక్కగా పాటల ద్వారా, మాటల ద్వారా గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యులు బ్రాంచ్ మేనేజర్ మసూద్, గ్రామసర్పంచ్ రాజమణిగంగాధర్, ఉపసర్పంచ్లు నాగవ్వ లక్ష్మణ్, ఎపియం వి. గంగాధం ్, సిసిపి గంగారాం, విఓఏ మమత, కళాజాత సభ్యులు రవి వెంకటేష్, మహిళ సంఘాల సభ్యులు, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్పంచ్‌లకు సన్మానం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



మరో పది రోజుల్లో పదవి కాలం ముగియనున్న గంభీరావుపేట మండల సర్పంచ్‌లను గురువారం ఘనంగా సన్మానించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశ అనంతరం ఎంపీపీ వంగ కరుణ ఆధ్వర్యంలో పలువురు సర్పంచ్‌లకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ రాజశేఖర్, వైస్ ఎంపీపీ లత, జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు అహ్మద్‌లతో పాటు పలు గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ఎన్టీఆర్ ఘాట్‌కు నివాళులర్పించిన మాజీ మంత్రి రాజేశంగౌడ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా అర్పించిన మాజీ సీనియర్ మంత్రి గొడిసెల రాజేశంగౌడ్. విశ్వ విఖ్యాత నట సర్వభూముడిగా బిరుదాంకితుడైన ఆయన తెలుగు హిందీ తమిళం బాషలలో కలిసి దాదాపుగా 400 చిత్రాలలో నటించారని, నాడు ఎన్టీఆర్ రాజకీయాల్లో బలమైన శక్తిగా ఎదిగాలని గుర్తు చేస్తూ వారికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

## విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిని కలిసిన మాజీ మంత్రి రాజేశంగౌడ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

హైదరాబాద్ సచివాలయంలో, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంగౌడ్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ సీనియర్ మంత్రి గొడిసెల రాజేశంగౌడ్. వారితో పాటు మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి, నాగభూషణంగౌడ్ ఉన్నారు.

## మైనార్టీ గురుకుల బాలికల కళాశాలలో ప్రవేశం కోసం ధరఖాస్తుల స్వీకరణ

ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురిలోని తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి నూతన ప్రవేశం కోసం ఈ నెల 18 నుండి ధరఖాస్తుల స్వీకరించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ సంజీదాభాను గురువారం ఒక ప్రకటన తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంకు సంబంధించి ఆంగ్ల మాధ్యమం హెచ్ఈసి, సిఇసి గ్రూపులలో ప్రవేశం కోసం ఈనెల 18 నుండి, ఫిబ్రవరి 6 వరకు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకోవచ్చని, లేదా నేరుగా విద్యాసంస్థల్లో సైతం ధరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు.

## లోక కళ్యాణం కోసమే వేద పారాయణం

### ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

ధర్మపురి,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, లోక కళ్యాణం కోసమే ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయంలో వేద పారాయణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం ప్రాంగణంలో హైదరాబాద్‌కు చెందిన శ్రీ ప్రేమికవద వేద పరిపాలన నేతృత్వంలో గురువారం 21 మంది వేద పండితులచే వేద పారాయణ కార్యక్రమాన్ని ప్రారంభించగా లక్ష్మణ్‌కుమార్ ఇట్టి కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈనెల 18 నుండి 24 వరకు నిర్వహించే వేద పారాయణ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు వేద పండితులు గణపతి పూజ, పుణ్యావచనం, అంకురార్పణ, దీక్షాధారణ, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, ఈవో శ్రీనివాస్, దేవస్థానం మాజీ చైర్మన్ సంగనబట్ల దినేష్, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

# సీనియర్ ఎన్టీఆర్‌కు ఘన నివాళులు



మల్లాపూర్ - ప్రభాతవార్త : తెలుగు చలన చిత్ర స్థాయిని ప్రపంచానికి చాటి చెప్పి తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో నిలబెట్టి రాజకీయాలను ప్రతి సామాన్యుడికి అందించి బడుగు బలహీన వర్గాలకు, బిసి, ఎస్సి, ఎస్టిలను రాజకీయాలలో ఉన్నత స్థానంలో ఉంచి నూతన రాజకీయ పథకాలకు ఒరవడి సృష్టించిన ఘనుడు నందమూరి తారక రామారావు అని తెలుగు దేశం పార్టీ శ్రేణులు తెలిపారు. స్వర్గీయ నందమూరి తారకరామరావు 28వ వర్ధంతిని పురస్కరించుకుని మల్లాపూర్ మండలంలోని సిరిపూర్ గ్రామంలో టిడిపి మండలాధ్యక్షుడు ఎండి.సాదుల్లా ఆధ్వర్యంలో గురువారం ఘన నివాళులర్పించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన రూ.2కే కిలో బియ్యం, సగం ధరకే జనతా వస్త్రాలు, గూడు లేని వారికి గూడు కల్పించిన ఏకైక నాయకుడు నందమూరి తారకరామరావు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు శ్రీనివాస్‌బాబు, మెట్‌పల్లి మండలాధ్యక్షుడు జెర్రి పోతుల చందు, పోతని సత్యం, మచ్చలక్ష్మీపతి, ఏనుగు లింగారెడ్డి, ఏనుగు పద్మ, ముస్కు రాజగంగు, కట్కం మల్లయ్య, నర్సయ్య, కొత్తపల్లి శ్రీనివాస్, కట్కం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా ప్రాంగణాల బిల్లులు చెల్లించాలి

**బిల్లుల చెల్లింపు జాప్యంపై సర్పంచ్‌ల గగ్గోలు**

**గంభీరావుపేట మండల సర్వసభ్య సమావేశం**




గంభీరావుపేట, ప్రభాతవార్త: పంచాయతీల పరిధిలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాల బిల్లులు చెల్లించాలని పలు గ్రామాల సర్పంచ్‌లు గగ్గోలు పెట్టారు. గురువారం గంభీరావుపేట మండల పరిషత్ అధ్యక్షురాలు వంగ కరుణ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మరో పది రోజుల్లో సర్పంచ్‌ల పదవీకాలం ముగుస్తుండి పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామాలలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాల బిల్లులు ఇప్పటివరకు చెల్లించలేదని సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తంచేశారు. బిల్లులు చెల్లించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోళ్లమద్ది, నర్మాల గ్రామాల సర్పంచ్‌లు ఏనుగు మహేష్ ఎడబోయిన రాజులు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటుకు లక్ష రూపాయాల వరకు ఖర్చు జరిగితే ఉపాధిహామీ పథకం కింద కేవలం రూ. 30వేలు మాత్రమే చెల్లించారని మిగతా డబ్బు తాము వెచ్చించి ప్రాంగణాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నెలలు గడుస్తున్న రావల్సిన బిల్లులు చెల్లించలేదని తక్షణం బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నర్మాల ప్రాజెక్టు పెద్దతూం నుండి కొత్తపల్లి అక్కపల్లి చెరువు వరకు రూ. 2లక్షలతో కాలువ మరమ్మత్తులు నిర్వహించి మూడేళ్లు కావస్తున్న నేటివరకు బిల్లులు చెల్లించలేదని సర్పంచ్ మహేష్ ఆగ్రహం వ్యక్తంచేశారు. బిల్లులు చెల్లించాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. పలు గ్రామాలలో మిషన్ భగిరధ నీళ్ల రావడంలేదని ఆ కొద్ది నీళ్లు వచ్చిన మురికిగా వస్తున్నాయని అధికారుల తీరుపై సర్పంచ్‌లు మండిపడ్డారు. ఇప్పుడే ఈ పరిస్థితి ఎదురవుతుంటే నిండు వేసవి మార్చి, ఏప్రిల్ మాసాలలో ఏ విధంగా ఉంటుందోనని రాజుపేట గ్రామ సర్పంచ్ అల్లె సత్యం ఆందోళన వ్యక్తంచేశారు. అధిక లోడ్‌తో ట్రాన్స్‌ఫార్మర్లు తరుచూ కాలిపోతున్నాయని పలువురు సభ్యులు వాపోగా ట్రాన్స్‌ఫార్మర్లపై అదనపు అక్రమ కనెక్షన్ల మూలంగా ట్రాన్స్‌ఫార్మర్లపై అధనపు భారంపడి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని, రైతులు అక్రమ కనెక్షన్లను లిగలైజు చేసుకోవాలని సెస్ డైరెక్టర్ గొరెనేని నారాయణరావు కోరారు. ఎంతో కష్టపడి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పిస్తే 88 మంది విద్యార్థులున్న కోళ్లమద్ది పాఠశాలలో ఇరువురు ఉపాధ్యాయులు మాత్రమే పని చేస్తున్నారని విద్యార్థులు ఏలా చదువుకునేదని సర్పంచ్ మహేష్ అధికారులను ప్రశ్నించారు. డిప్యుటేషన్‌పై ఉపాధ్యాయున్ని నియమించాలని కోరారు. ప్రభుత్వం డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులను నియమిస్తే కాని ఉపాధ్యాయుల కోరత తీరే అవకాశముందని మండల విద్యాధికారి ఈ సందర్భంగా వెల్లడించారు. మండలంలో నెలకొన్న పలు సమస్యలపై సభ్యులు ఏకరువు పెట్టారు, సమావేశంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ రాజశేఖర్, వైస్ ఎంపీపీ లత, జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు అహ్మద్, ఇరిగేషన్ డీఇ నర్సింగ్, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇలు సాయి, రాజేందర్ వినయ్, అనిల్, వైద్యాధికారి సృజన్‌లతో పాటు వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులపై బీజేపీ బీఆర్ఎస్‌ల మొసలి కన్నీరు

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్**



గంభీరావుపేట, ప్రభాతవార్త: సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ చేనేత కార్మికులపై ఎంపీ బండి సంజయ్‌కుమార్, మాజీ మంత్రి కెటిఆర్‌లు మొసలి కన్నీరు కారుస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ ఆరోపించారు. గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఐదు సంవత్సరాల ఎంపీగా బండి సంజయ్ ఏనాడైన ప్రాంత సమస్యలు పట్టించుకున్న దాఖలాలు లేవని మండిపడ్డారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ చేనేత కార్మికుల పట్ల నియోజకవర్గ ఎంపీగా సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లి ఏమి ఒరుగబెట్టారని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికలు దగ్గరపడుతుండడంతో కార్మికులు గుర్తుకు వస్తుండడం ప్రజలు గ్రహిస్తున్నారని వచ్చే ఎన్నికలలో ప్రజలే వారికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. మొన్నటి వరకు మంత్రిగా ఉన్న కెటిఆర్ చేనేత కార్మికులను చెల్లించాల్సిన రూ. 200కోట్ల పై బడి బకాయిలు చెల్లించపోయి నేడు చేనేత కార్మికులను ఆదుకో వాలని ప్రభుత్వాన్ని కోరడం సిగ్గుచేటన్నారు. ఇకపోతే ముఖ్యమంత్రి తర్వాత ముఖ్యమంత్రిగా వ్యవహరించిన కెటిఆర్ ఐదేళ్ల సర్పంచ్‌ల పదవికాలంలో వారిని ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని ఎద్దెవ చేశారు. పంచాయతీలకు నిధులు లేక చేసిన అప్పులు తీర్చలేక రాష్ట్రంలో పలువురు సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్న విషయం అప్పుడే మర్చిపోయారని గుర్తుచేశారు. అధికారంలో ఉన్న నాడు గుర్తుకు రాని సర్పంచ్‌లు ఊాల రాంచంద్రారెడ్డి, నాయకులు ఒరుగంటి నర్సింలు, దమ్మగారి శ్రీనివాస్, ఎడబోయిన ప్రభాకర్, మల్యాల రాజువీర్, గోపగారి లక్ష్మీనారాయణగౌడ్, యెల్లే బాబురావు, యెల్లే బాలకృష్ణ, పంతం సురేష్, గంగి స్వామి, జంగం రాజు, ఏదుల్, గుడికాడి కుమార్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అమ్మక్కపేటలో స్థల పరిశీలన



ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక్కపేట శివారులోని సర్వే నెంబర్ 40లో ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం కొరకు ప్రతిపాదించిన స్థలాన్ని మెట్‌పల్లి ఆర్డీఓ దూలం మధు గురువారం పరిశీలించారు. ఇట్టి సర్వే నెంబర్ 40లో ఉన్న 10ఎకరాల విస్తీర్ణంలో గల భూమిని పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ ప్రసాద్, గిర్దావర్ రమేష్, సర్వేయర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో దరఖాస్తుల స్వీకరణ

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త : ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల అయినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దాసరి నవీన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా 6వ తరగతిలో 100సీట్లు, 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు మిగిలిన సీట్లకు ఫిబ్రవరి 22లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే ఏప్రిల్ 7వ తేదిన ప్రవేశపరీక్ష నిర్వహించనుండగా ఇట్టి సదావకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## జ్ఞానోదయ కళాశాల ఆధ్వర్యంలో విజ్ఞాన యాత్ర




మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త : పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ కళాశాల, పిజీ కళాశాల వారి ఆధ్వర్యంలో డిగ్రీ ఫైనల్ విద్యార్థిని విద్యార్థులకు విజ్ఞాన విహారయాత్రకై గురువారం బయలేరి వెళ్లారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ కళాశాల నుండి విద్యార్థిని విద్యార్థులకు విజ్ఞాన విహారయాత్ర ప్రతి సంవత్సరం ఉంటుందని విజ్ఞాన విహారయాత్ర ద్వారా విద్యార్థులకు ఎన్నో విషయాలపై అవగాహన ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంతోష్, వైస్ ప్రిన్సిపాల్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి తారకరామారావు సేవలు చిరస్మరణీయం

**నర్సంపేట, జనవరి 18, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలోని అంగడి సెంటర్‌లోని ఎంటిఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి అడువ నర్సింగరావు, మహబూబాబాద్ పార్లమెంట్ జనరల్ సెక్రటరీ వేములపల్లి సూర్యప్రకాష్, మహబూబాబాద్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు మోతే సంపత్‌రెడ్డిల ఆధ్వర్యంలో నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల ప్రెసిడెంట్ కొక్కు జంపయ్య, ఎండీ నాజర్, కొర్ర రాజు, తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో..**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టి రామారావు వర్ధంతి వేడుకలు చెన్నారావుపేటలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆయన అభిమానులు అల్లాడి వెంకటనారాయణ, గొడిశాల స్వామి, అడువ అశోక్‌ల ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన యొక్క సేవలు చేసిన అభివృద్ధిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూత్రపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**ఖానాపురంలో..**

ఖానాపురం మండల కేంద్రంలో ఎన్‌టిఆర్ 28వ వర్ధంతి సందర్భంగా నందమూరి



అ బి. వ వా న ్ ం ల ం ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు జాతికి ఎన్‌టిఆర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వేములపల్లి ప్రకాష ్ రావు, సూర్యప్రకాష్, సురేష్, దేవినేని వేణు కృష్ణ, మచ్చిక అశోక్, బోడ పూలు, విజయ్, చెలసాని రాముతో పాటు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**-గ్రామీణ సిఐ కిషన్**

**నల్లబెల్లి, జనవరి 18, ప్రభాతవార్త**

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికి తెలియకుండా గోప్యంగా ఉంచుకోవాలని గ్రామీణ సిఐ పి.కిషన్ పేర్కొన్నారు. మండలంలోని లెంకాలపల్లి గ్రామంలో వరంగల్ పోలీస్ కమీషనరేట్ అంబర్‌కిషోర్‌ఝా ఆదేశానుసారం పోలీసు కళాబృందంచే రోడ్డు ప్రమాదాలు, డాయల్ 100, బాల్య వివాహాలు, సీసీ కెమెరాలు, గుట్కా గంజాయి, డ్రక్స్ వల్ల జరిగే పరిణామాలపై స్థానిక సర్పంచ్ మేకల లక్ష్మి అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామీణ సిఐ కిషన్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలు, చెడు సావాసాలు చేయకుండా సమాజంలో మంచి పేరు సాధించేవిధంగా ముందుకు సాగాలని ఆయన సూచించారు. బాల్యవివాహ నిర్మూళన మనందరి బాధ్యతని ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితే తప్పనిసరిగా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. మత్తు పదార్థాలు, పానియాల వల్ల యువకుల జీవితాలు నాశనం అవ్వడం బాదాకరమన్నారు. మూఢ నమ్మకాలను నమ్మి ఎవరు మోసపోవద్దని ఆయన సూచించారు. వృద్దులైన తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తే ఎంతటి వారిపై అయినా చట్టరిత్య కఠినంగా చర్య తీసుకోవడం తప్పదన్నారు. సైబర్ నేరాలు, జరుగుతున్న తరుణంలో ఏ వ్యక్తికి సైతం వ్యక్తిగత సమాచారాన్ని తెలియజయకుండా జాగ్రత్తపడాలన్నారు. గ్రామాలలో జరిగే గొడవలు, దొంగతనాలు నిర్మూళించేందుకు సీసీ కెమెరాలు ఆయా కూడలిలలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఏమైనా సమస్యలు



ఎదురైనట్లయితే వెంటనే 100కు డయల్ చేసి తక్షణ రక్షణతో పాటు న్యాయం పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నైనాల నగేష్, పోలీస్ సిబ్బంది, జాగృతి కళాబృందం ఇంచార్జి ఏఎస్ఐ నాగమణి, సభ్యుల విలియమ్స్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, శ్రీనివాస్, నారాయణ, విక్రమార్జ్, చిరంజీవిలు పాల్గొన్నారు. కళాబృందం చేసిన విన్యాసాలు, నాట్యాలు, మ్యాజిక్ కార్యక్రమం గ్రామస్తులను ఆకర్షించింది. గ్రామస్తులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సంక్షేమం కోసం గీతబంధు పథకం ప్రకటించాలి

**ఖానాపురం, జనవరి 18, ప్రభాతవార్త**

గీత కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు బందు మాదిరిగా గీత బంధు పథకం ప్రకటించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మొకుదెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి బుడిగె మల్లేషంగౌడ్ డిమాండ్ చేశారు. నూతన సంవత్సరం 2024 మోకుదెబ్బ క్యాలెండర్‌ను మోకుదెబ్బ ఖానాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం బుదరావుపేట ఎంపిటిసి బిక్కి లింగమ్మ- మురళీగౌడ్, మోకు దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేశంగౌడ్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లు గీత కార్పొరేషన్‌కు పాలకవర్గాన్ని నియమించి రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.



గీత కార్మికులకు అడ్డంకిగా ఉన్న మెడికల్ బోర్డు ఎత్తి వేయాలన్నారు. నిర్మల్ జిల్లా మామడ మండలం కోరిటికల్ గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త ఏలేటి లింగారెడ్డి బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి ప్రభాకర్‌గౌడ్‌పై అభ్యంతరకర పోస్టులు పెట్టడం సరికాదన్నారు. గీత వృతిదారులంటే అగ్రకులస్తులకు ఏహ్యాబావం కలగడం బాదాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అనుచిత వాఖ్యలు చేసిన లింగారెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోకు దెబ్బ మండల కమిటీ అధ్యక్షులు మేర్గు గంగాధర్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బుడిగె మల్లేషంగౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి తండం రమేష్‌గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి కళ్లెపు వెంకటనారాయణగౌడ్, మండల అధికార ప్రతినిధి మంజుల, సంజీవగౌడ్, ఉపాధ్యక్షులు మక్కా పెద్ద వెంకన్నగౌడ్, ఆకుల ఉపేందర్‌గౌడ్, నేరేళ్ల విష్ణుగౌడ్, సహాయ కార్యదర్శులు బొమ్మగాని నవీన్‌గౌడ్, మేర్గు రవీందర్‌గౌడ్, మోకు దెబ్బ మండల యూత్ అధ్యక్షులు గుండ్లపల్లి విజయ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మక్కా లింగయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్‌యూటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక





**నల్లబెల్లి, జనవరి 18, ప్రభాతవార్త**

నల్లబెల్లి మండల టిఎస్‌యూటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగిందని ఆ సంఘం జిల్లా కోశాధికారి సయ్యద్ అబ్దుల్‌రవూఫ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ప్రత్యేక కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విద్యారంగంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని, పండితులు, పీఈటీలను అప్‌గ్రేడ్ చేయాలని ఆయన కోరారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను డీఏ బకాయిలను వెంటనే మంజూరి చేయడంతో పాటు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సంబంధిత సంఘు మండల సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. మండల అధ్యక్షునిగా మేడపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాంపెల్లి రాజయ్యను ప్రధాన కార్యదర్శిగా ఎడవెల్లి రాజిరెడ్డిని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఉపాధ్యక్షులుగా నల్లెల యాదగిరి, మహిళా అధ్యక్షురాలుగా కనుకుల భారతి, కోశాధికారిగా ఎండి.రాయబోస్, కార్యదర్శులుగా మాదూరి అశోక్, సబ్బీర్ అలీలను ఎన్నుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఏర్పడ్డ కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింద్నారు. ఈ ఎన్నిక పట్ల సహకరించిన జిల్లా కార్యవర్గ సభ్యులకు నూతన కమిటి కృతజ్ఞతలు తెలియజేసింది.

## రాజన్న సిరిసిల్ల వార్త

### రుద్రంగి ఎస్ఐగా అశోక్ బాధ్యతల స్వీకరణ

**రుదర్రంగి ప్రభాతవార్త :**

రుద్రంగి మండల ఎస్ఐగా ఎస్.అశోక్ గురువారం పోలీస్ స్టేషలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ రాజేష్ జిల్లాకు బదిలికాగా చందుర్తిలో ఎస్ఐగా విధులు నిర్వహించిన ఎస్ఐ ఎస్.అశోక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎస్.అశోక్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ, సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

### గుర్తు తెలియని వాహనం ఢీ.. ప్రాణప్రాయస్థితిలో హోంగార్డు



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం ఇందిరానగర్-శాలపల్లి గ్రామ సమీపంలోని మైనార్టీ స్కూల్ ముందు గురువారం రాత్రి 8.30 గంటల ప్రాంతంలో ఎదురుగా వచ్చిన గుర్తు తెలియని వాహనం మోటార్ సైకిల్‌ను ఢీ కొట్టడంతో తిరునహరి సంపత్ (హోంగార్డు) అనే వ్యక్తి తలకు బలమైన గాయాలు తగిలి రోడ్డుపై స్పృహతప్పి పడిపోయాడు. సంఘటన జరిగిన సమీపంలోనే గ్రామ సర్పంచ్ కోడిగూటి శారద ప్రవీణ్‌లు వారికి గ్రామానికి చెందిన ఆంబులెన్స్‌లో హుటాహుటిన హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, హుజురాబాద్ పోలీసులకు సమాచారం అందించారు. హుజురాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంగా హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌లో తిరునహరి సంపత్ హోంగార్డుగా గత 15సంవత్సరాలుగా పనిచేస్తున్నాడు. గురువారం ఉదయం సంపత్ స్వగ్రామం మంథని ముత్తారం వెళ్లి తిరిగివస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. సంపత్ పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో హుటాహుటిన వరంగల్ ఎంజిఎంకు తరలించారు. హుజురాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ఉపాధ్యాయుల సమస్యల సాధనకు పాటుపడుతాం

**దుగ్గొండి, జనవరి 18, ప్రభాతవార్త**



ఉపాధ్యాయులు సమస్యల సాధనకు నిరంతరం పాటుపడు తామని పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మిపురం జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పాఠశాలను భలోపేతం చేసేవిధంగా శ్రమించాలన్నారు. ఉపాధ్యాయులు నిరంతరం పాటుపడాలన్నారు. ఉపాధ్యాయులకు సంబందించిన పలు విధాల సందేహాలకు వివరణ ఇవ్వడం జరిగిందన్నారు. ఉపాధ్యాయుల సమస్యల సాధన ప్రణాళికను వివరించడం జరిగిందన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షున్ని సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

- ప్రజల పక్షం.. ఈ పత్రిక.. ప్రజాస్వామ్య చిత్రిక



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలలో గత 28 వసంతాలుగా వార్త తెలుగు దినపత్రిక నూతన ఒరవడిని సృష్టించి, ప్రజల చేతిలో పాశుపదార్థంగా వెలుగొందుతూ, ప్రజాస్వామ్య చిత్రకగా, దర్పణంగా నిలిచిన వార్త దినపత్రిక తెలంగాణ రాష్ట్రంలో పత్రికరంగానికి తలమానికంగా నిలిచిందని హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. గురువారం హుజురాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వార్త దినపత్రిక 2024 సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, ఎంపిపి దోడ్డె మమత, జెడ్పిటిసి మాడ సాధవరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ వాల బాలకిషన్‌రావు, బిఆర్ఎస్ సీనియర్ నేత తక్కల్లపల్లి సత్యనారయణ, పొల్నేని సత్యనారయణరావుల చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర మహోన్నతమైందని, ప్రజలకు, పాలక ప్రభుత్వాలకు, అధికార యంత్రాంగానికి వారధిగా, సారధిగా ఉంటూ ప్రజల పక్షమే లక్ష్యంగా వార్త దినపత్రిక 28వ వసంతంలోకి అడుగు పెట్టడం శుభసూచికం అన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో హుజురాబాద్ బిఆర్ఎస్ నేత గందె శ్రీనివాస్, ముసిపట్ల తిరుపతిరెడ్డి అనేక గ్రామాల సర్పంచులు వెంకట్‌రెడ్డి, పింగిలి రమాదేవి రమేష్, గూడురి ప్రతాప్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రామారావు, నీల కుమారస్వామి, తనుగుల రామస్వామి, అంకెటి సాంబయ్య, పొతుల నర్సయ్య, గంగాడి సౌజన్య తిరుపతిరెడ్డి, పోతుల జ్యోతి రమేష్, రజిత వాసుదేవారెడ్డి, యండి రఫీఖాన్ సుమారు 45గ్రామాల సర్పంచులు, వార్త దినపత్రిక సిబ్బంది పాల్గొన్నారు.

# కేసీఆర్, బిఆర్ఎస్ మీద కోపాన్ని రైతులపై చూపించకండి.. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**వీణవంక, ప్రభాత వార్త:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ తో పాటు బిఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్ ప్రభుత్వం తన అక్కస్సును చూపిస్తుందని, తమపై కోపంతో రైతులకు నీళ్ళు ఇవ్వకుండా కేసీఆర్ ను బదనాం చేసే ప్రయత్నం చేయవద్దని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం వీణవంకలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ అధికారంలో ఉన్నకాలం రైతులకు చిన్న సమస్య రాకుండా చూసుకున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నెల రోజులు గడవక ముందే రైతులకు కష్టాలు మొదలయ్యాయని అన్నారు. ఎన్నికల హామీలో భాగంగా రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 15వేలు ఇస్తానని స్వయంగా సిఎం చెప్పారని, అయిన ఇప్పటి వరకు ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని, వెంటనే రైతుబంధు వేయాలని డిమాండ్ చేశారు. అలాగే దళిత బంధు రెండో విడత డబ్బులు దళిత కుటుంబాలకు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీణవంకలోని రోడ్డు కోసం గతంలోని 30 కోట్లతో మంజూరు చేశామని, శుక్రవారం పర్యవేక్షించి బిటి కూడా వేయిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎంపిపి రేణుక తిరుపతి రెడ్డి, సర్పంచ్ నీల కుమారస్వామి, గ్రామ అధ్యక్షుడు తాళ్ళపల్లి మహేష్, వైస్ ఎంపిపి లత శ్రీనివాస్, మాజీ జడ్పిటిసి రాజమల్లయ్య, నాయకులు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండాలి

- కోనరావుపేట పోలీస్‌స్టేషన్ ఆకస్మీకంగా తనిఖీ
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్






**కోనరావుపేట,ప్రభాతవార్త:** సైబర్ నేరాల పట్ల ప్రజలతో పాటు యువత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. గురువారం కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌ను సాయంత్రం ఆయన ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ అంకిత భావంతో పని చేయాలన్నారు. స్టేషన్ పరిధిలో విసిబుల్‌పోలీసింగ్‌లో భాగంగా గ్రామాల్లో బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది తరచు పెట్రోలింగ్ నిర్వహిస్తూ, దొంగతనాలు జరగకుండా చూసుకోవాలన్నారు. డయల్‌న 100 కాల్ రాగానే వెంటనే స్పందించి, సంఘటనా స్థలానికి సమస్య పరిష్కారించాలన్నారు. వీపీవో సిబ్బందికి కేటాయించిన గ్రామాల్లో పర్యటిస్తూ గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో ఉంచుకోలన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేయాలన్నారు. ప్రజా పిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలన్నారు. అంతకుముందు స్టేషన్‌లో ఉన్న జనరల్ డైరీ,డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్,బీట్ డ్యూటీ బుక్స్,సస్పెక్ట్ చెక్ రిజిష్టర్‌లను తనిఖీ చేసి, పరిసరాలను పరిసిలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి, చందుర్తి సీఐ కిరణ్‌కుమార్,ఎస్సై డి.అంజనేయులు ఉన్నారు.

# ఓసిపి 3 సిహెచ్‌పిలో నిర్మాణంలో ఉన్న ఆధునీకరణ పనులను పరిశీలించిన డైరెక్టర్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** ఓసిపి 3 సిహెచ్‌పిలో నిర్మాణంలో ఉన్న పలు ఆధునీకరణ పనులను అధికారులతో కలిసి సింగరేణి డైరెక్టర్ ఈఅండ్ఎం ఎం.సత్యనారాయణ రావు గురువారం పరిశీలించారు. వారు ముందుగా ఆఫీస్‌లో సర్వే మ్యాప్‌ల ద్వారా ఓసిపి 3 సిహెచ్‌పిలో బొగ్గు రవాణాపై సమీక్షించారు. అనంతరం ఓసిపి 3 సిహెచ్‌పిలో 161 కోట్ల రూపాయలతో 10వేల టన్నుల సామర్థ్యంతో నిర్మిస్తున్న గ్రౌండ్ లెవల్ బంకర్ నిర్మాణం పనులను పరిశీలించి, గుత్తేదారులతో మాట్లాడి బంకర్ నిర్మాణ పనులు, నిర్మాణంలో వాడుతున్న సామగ్రి, పూర్తయ్యే సమయం గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడ నుంచి నూతనంగా నిర్మిస్తున్న సబ్ స్టేషన్, రిటేయినింగ్ వాల్, ఫీడర్స్‌ను పరిశీలించి, రక్షణతో పనులు చేయాలని సూచించారు. బొగ్గు అవసరాల దృష్ట్యా నాణ్యమైన బొగ్గు వేగవంతంగా వినియోగదారులకు అందించేందుకు ఈ నిర్మాణాలను చేపడుతున్నట్లు డైరెక్టర్ ఇఅండ్ఎం ఎం.సత్యనారాయణ రావు అన్నారు. పనులలో ఎలాంటి జాప్యం లేకుండా వర్షాకాలంలోగా ఆధునీకరణ పనులు పూర్తి అయ్యే విధంగా చూడాలని అధికారులకు ఆదేశించారు. వారి వెంట జనరల్ మేనేజర్ ఎల్‌వి.సూర్యనారాయణ, జనరల్ మెనేజర్ ఇఅండ్ఎం సిహెచ్‌పిలు నవీన్ కుమార్, ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, డిజిఎం ఈఅండ్ఎం కార్పొరేట్ కేశవ రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం వర్క్‌షాప్ ఆర్జీ 1 మదన్ మోహన్, డిజిఎం సివిల్ ధనుంజయ, ఎస్ఇ సిహెచ్‌పి సదానందం, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్, మహమ్మద్, ఓసిపి 3 సిహెచ్‌పి అధికారులు, తదితరులున్నారు.



# గణతంత్ర దినోత్సవ వేడుకలపై ఏరియా అధికారులతో సమావేశం




**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం ఏరియా జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలపై ఏరియా ముఖ్య అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ నెల 26న నిర్వహించే 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎపిజె అబ్దుల్ కలాం స్టేడియం నందు ఘనంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. మొదట జాతీయ జెండా ఆవిష్కరణ, సెక్యూరిటీ సిబ్బందిచే గౌరవ వందనం, అనంతరం ఏరియా నుంచి ఎంపికైన ఉత్తమ ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం, తదనంతరం పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులచే సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అధిక సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను విజయవంతం అయ్యేలా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. సమావేశంలో ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఈ మురళీకృష్ణ, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావ్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, పర్యావరణ అధికారి సురేష్ బాబు, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, డివైపిఎం వేణుగోపాల్, సంక్షేమాధికారి ఓంకారి బాబు తదితరులున్నారు.

# జిల్లా కలెక్టర్‌కు పిఆర్టీయు టిఎస్ డైరీ అందజేసిన సంఘ నాయకులు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా పాలనాధికారి షేక్ యాస్మిన్ భాషను కలిసి 2024 సంవత్సరపు పిఆర్టీయుటిఎస్ సంఘం డైరీని అందించిన పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు యాళ్ల అమర్నాథ్‌రెడ్డి,ప్రధానకార్యదర్శి బోయినపల్లి ఆనందరావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అబ్దుల్ జమీల్.

# హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

- గురుకుల హాస్టళ్లను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ అనురాగ జయంతి



**వేములవాడ, ప్రభాతవార్త:** విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి అన్నారు. అగ్రహారం తిప్పాపూర్ వేములవాడ పట్టణంలోని హాస్టళ్లను గురువారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి వంట వసతి గదులు, ఆహార సరుకులను పరిశీలించారు. సరుకుల సరఫరాలో ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఒకే బోరు బావిలో మూడు పాఠశాలలు ఆధార పడటంతో మరో బోరు బావి మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దోమల బెడద లేకుండా మెస్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మినరల్ వాటర్ ప్లాంట్‌ను వారం రోజుల్లో పునరుద్ధరించాలని చెప్పారు. వాష్ రూమ్‌లకు డోర్‌లను బిగించాలని అన్నారు. పదో తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక క్లాస్‌లునిర్వహించాలని అన్నారు. విద్యార్థుల పట్ల కేర్ తీసుకోవాలని, ఒక విద్యార్థి కూడా అనారోగ్యంపడకుండా జాగ్రత్తలు తీసుకుంటూ మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని ఇవ్వాలని అన్నారు. హాస్టల్లో ఉన్న సమస్యలను వెల్ఫేర్ ఆఫీసర్ జ్యోతి కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. వెంటనే కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమీ, మైనారిటీ వెల్ఫేర్ అధికారి తదితరులున్నారు.

# జాతీయస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పారమిత విద్యార్థిని ప్రతిభ

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** ఇటీవల నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్(ఎన్‌సీఈఆర్‌టీ), స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్(ఎస్‌సీఈఆర్‌టీ) మహారాష్ట్ర సహకారంతో పూణెలోని బాలేవాడి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో కరీంనగర్ నగరంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న శుభ శ్రీ సాహు తన వినూత్న ప్రాజెక్ట్ ఆగ్రో మెషిన్‌కు మహారాష్ట్ర గవర్నర్‌చే ప్రశంసలు అందుకుంది. ఈ కార్యక్రమాన్ని మహారాష్ట్ర గవర్నర్ రమేష్ బైస్, ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్, విద్యా మంత్రి దీపక్ కేసర్కర్ సమక్షంలో వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. ప్రముఖ విద్యావేత్తలు, దేశంలో శాస్త్రవేత్తలు, స్టేట్ బోర్డు సిబిఎస్ఈ బోర్డు, కేంద్రీయ విద్యాలయంతో సహా దేశవ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, నవోదయ విద్యాలయ, కేంద్ర పాఠశాలలు ఈ ప్రతిష్టాత్మక జాతీయ ప్రదర్శనలో భాగంగా ఉన్నాయి. దేశవ్యాప్తంగా 11 సిబిఎస్ఈ పాఠశాలలో సహా మొత్తం 173 పాఠశాలలు జాతీయ సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొనడానికి ఆహ్వానించబడ్డాయి. సిబిఎస్ఈ సైన్స్ ఫెయిర్ ఫైనలిస్ట్‌గా ఎగ్జిబిట్‌ను ప్రదర్శించడానికి ఆహ్వానించబడిన 11 సిబిఎస్ఈ పాఠశాలల్లో పారమిత ఒకటి కావడం గర్వించదగ్గ



విషయం. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు శుభ శ్రీని ప్రత్యేకంగా అభినందించారు. డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేష్, వియుఎం ప్రసాద్, వినోద్ రావు, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, గైడ్ టీచర్ లలిత్ మోహన్ సాహులు శుభ శ్రీని అభినందించారు.

## అయోధ్య రామయ్యకు సిరిసిల్ల బంగారు చీర

- నేత కళాకారుడు హరిప్రసాద్ తయారు చేసిన చీరను పరిశీలించిన బండి సంజయ్
- చీరెలోనే రామాయణ ఇతివృత్తానికి సంబంధించిన చిత్రాలు
- ఈ నెల 26న ప్రధాని మోడికి అందించనున్నట్లు హరిప్రసాద్ వెల్లడి
- హరిప్రసాద్‌ను సన్మానించిన ఎంపి బండి సంజయ్



**సిరిసిల్ల బ్యూరో, జనవరి 18, ప్రభాతవార్త:** అయోధ్య శ్రీరామచంద్రుడి పాదాల చెంత సిరిసిల్ల నుంచి బంగారు చీరను ఉంచనున్నారు. సిరిసిల్ల నేత కళాకారుడు హరిప్రసాద్ తయారు చేసిన బంగారు చీరను ఈ నెల 26న దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడికి అందించనున్నారు. ప్రధాని చేతుల మీదుగా రాముడి పాదాల చెంత చీరను ఉంచనున్నారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ గురువారం సాయంత్రం సిరిసిల్ల పట్టణంలోని హరిప్రసాద్ నివాసానికి వెళ్ళారు. హరిప్రసాద్ స్వయంగా రూపొందించిన బంగారు చీరను పరిశీలించారు. శ్రీరాముడి



చిత్రంతో పాటు రామాయణ ఇతి వృత్తాన్ని తెలియజేసే చిత్రాలను సైతం చీరెలో పొందుపర్చడం విశేషం, ఎనిమిది గ్రాముల బంగారం, 20 గ్రాముల వెండితో తయారు చేసిన చీర అందరినీ అబ్బురపరుస్తోంది. చీరను అద్భుతంగా తయారు చేసిన హరిప్రసాద్‌ను ఈ సందర్భంగా బండి సంజయ్ అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఈ నెల 22న అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా సిరిసిల్ల నేత కళాకారుడు హరిప్రసాద్ స్వయంగా తయారు చేసిన బంగారు చీరె బాగుందన్నారు. గతంలో అగ్గిపెట్టెలో చీర ఉంచిన చరిత్ర సిరిసిల్లకు ఉందన్నారు. ఇంతటి గొప్ప కళా నైపుణ్యాన్ని సొంతం చేసుకున్న చేనేత రంగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చేనేత కార్మికులను ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి రాణిరుద్రమ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్, పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాల పునాదులపై కాంగ్రెస్ ప్రభుత్వం పాలన

- గెలుపు, ఓటములు సహజమే - ప్రజల కోసం గట్టి ప్రతిపక్షంగా పోరాడుతాం
- కరీంనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తాం
- కరీంనగర్ మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్

**మల్యాల, ప్రభాత వార్త:** అబద్ధాల పునాదులపై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిందని, సాధ్యం కాని హామీలు ఇచ్చి రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని, ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజమేనని, ప్రజల కోసం గట్టి బలమైన ప్రతిపక్షంగా పోరాడుతామని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కరీంనగర్ మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. గురువారం ఆయన మల్యాల మండలం రాంపూర్ లో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ తో కలిసి బిఆర్ఎస్ ముఖ్య నాయకులు సమావేశంలో మాట్లాడుతూ.... అసెంబ్లీ ఎన్నికలకు వారం రోజుల ముందే రైతుబంధు 700 కోట్లు కేటాయిస్తే రైతులకు ఇవ్వాల్సిన డబ్బులను నిలిపివేసి ఉద్యోగులకు ఇవ్వాల్సిన డబ్బులను నిలిపివేసే ఉద్యోగులకు జీతాలు ఇచ్చామని సిఎం తెలపడం రైతులను ఎందుకు విస్మరించారు. కాంగ్రెస్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 7778 మెగావాట్ల ఉత్పత్తి ఉన్న రాష్ట్రంలో కేసీఆర్ సిఎం కావడం వల్లనే 26 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం కోసమే అప్పులు తెచ్చామే తప్ప రాష్ట్ర ప్రజల సంక్షేమం, రైతు సంక్షేమాన్ని విస్మరించలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ప్రజల తిరుగుబాటు తప్పదని, యాసంగి పంటకు రైతులకు ఇస్తామన్న బోనస్ ఏప్రిల్ లో ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఐదేళ్ళ పాలనలో పొన్నం ప్రభాకర్ రైల్వే ప్రాజెక్టు కోసం నిధులు తేలేదని 2014 లో తాను ఎంపిగా గెలిచి కరీంనగర్ కు 1000 కోట్లతో స్మార్ట్ సిటీ తీసుకువచ్చానని, కరీంనగర్ నుండి మనోహరాబాద్ వరకు రైల్వే ప్రాజెక్టు ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో బండి సంజయ్ ఎన్నడు గొంతెత్తి మాట్లాడలేదని, ఐదేళ్ళ కాలంలో ఎంపిగా బండి ఏం అభివృద్ధి చేశారని, ఎన్ని నిధులు తీసుకువచ్చారో సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. కరీంనగర్ రైల్వే బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు తీసుకు రానప్పటికి నిధులు తెచ్చానని చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు.



**పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి..** అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజల తీర్పును శిరసావహిస్తామని, ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, అంతమాత్రాన టిఆర్ఎస్ కార్యకర్తలు అధైర్య పడవద్దని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సైనికులుగా కలిసికట్టుగా పనిచేసి కరీంనగర్ గడ్డపై గులాబీ జెండా ఎగరవేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవి శంకర్, బిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, మల్యాల జడ్‌పిటిసి రామ్ మోహన్ రావు, సర్పంచులు మిట్టపల్లి సుదర్శన్, బద్దం తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు రాంలింగారెడ్డి, సాగర రావు, మధుసూదన్ రావు, ఉద్యమకారుడు నాగుల జగదీశ్వర్, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త

## 24 నుండి జిల్లాలో బాలికల దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** 24న జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా 18 నుండి 24వ తేదీ వరకు జాతీయ బాలికా దినోత్సవం వేడుకలు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా బాలల రక్షణ, బాలికలలో నైపుణ్య అభివృద్ధిపై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బాలికలకు క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు మత పెద్దలతో సమావేశాలు, పరిశుభ్రత కిట్ల పంపిణీపై వర్క్ షాప్ వంటి కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
సొంత ఊర్లో సమస్యలపై గ్రామస్థులతో చర్చ



**రుద్రంగి ప్రభాతవార్త :** నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం తన స్వంత గ్రామమైన రుద్రంగి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నాయకులు, అధికారులతో కలిపి గ్రామస్తులతో సమావేశం నిర్వహించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గంలోని ప్రతి మండలంలో నేరుగా గ్రామస్తులతో వారి సమస్యల గురించి చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు, రోడ్లు, ప్రభుత్వ ఆసుపత్రి వంటి ప్రధాన సమస్యలతో పాటు అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తర్రె ప్రభలత, తాసీల్దార్ శ్రీలత, ఎంపీడీఓ శంకర్, ఎంపీఓ సుధాకర్, అధికారులు, నాయకులతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

## టిఎస్ జెన్‌కో సివిల్ డైరెక్టర్‌ను కలిసిన రామగుండం ఎమ్మెల్యే

**గోదావరిఖని, ప్రభాతవార్త:** టిఎస్ జెన్‌కో సివిల్ డైరెక్టర్ ఎ.అజయ్‌ను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. మాన్‌చెస్టర్ ఆఫ్ సిటీ రామగుండం పారిశ్రామిక ప్రాంతం చీకటిమయంగా మారొద్దంటే ప్రస్తుతం మూత పడ్డ 62.5 మెగావాట్లతో ఉన్న టిఎస్ జెన్‌కో విద్యుత్ ఉప కేంద్రాన్ని 500 మెగావాట్లతో విస్తరణ ప్రారంభ పనులు మొదలు పెట్టాలని, రామగుండంలో సహజ వనరులన్నీ ఉన్నాయని, రామగుండంలో విద్యుత్ ఉప కేంద్రం విస్తరణ పనులు చేపట్టినట్లయితే అందులో పని చేస్తున్న ఉద్యోగులకు భరోసా ఉంటుందని, అలాగే స్థానికులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, విస్తరణ పనులకు కావాల్సిన అనుమతులు, అన్ని రకాల సహాయ, సహకారాలు పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే వెంట పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాజిరెడ్డి ఉన్నారు.



# గ్రామాల ప్రగతికి.. సర్పంచులే పట్టుకొమ్మలు


## మీ సేవలు మరవలేనివి.. నేను మీకు ఎల్లవేళలా అండగా ఉంటాను.. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి 90గ్రామాల సర్పంచులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఘనసన్మానం..

*జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

ప్రజాస్వామ్యంలో ఆ దేశ ప్రగతికి.. గ్రామాల అభివృద్ధికి సర్పంచులే పట్టుకొమ్మలని, 5సంవత్సరాలుగా హుజురాబాద్ నియోజకవర్గంలో మీరు చేసిన సేవలు మరువలేనవని, మీ అందరి ఆశీస్సులతో నన్ను శాసనసభ్యునిగా గెలిపించారు. మీ రుణం తీర్చుకునేందుకు నేను మీకు ఎల్లవేళలా అండగా ఉంటానంటూ హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. గురువారం హుజురాబాద్‌లో ఏర్పాటు చేసిన 108 గ్రామాల సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమానికి ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డితో పాటు కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కనుమల్ల విజయగణపతి, కెడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్, హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, ఎంపిపిలు ఇనుముల రాణి సురేందర్‌రెడ్డి ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, సరిగొమ్మల పావని వెంకటేష్, దొడ్డె మమత దుర్గాప్రసాద్, హుజురాబాద్ జెడ్పిటిసి బక్కారెడ్డి, కమలాపూర్ జెడ్పిటిసి కళ్యాణి లక్ష్మణ్, వీణవంక జెడ్పిటిసి మాడ సాధవరెడ్డిలు ముఖ్య అతిథులుగా హజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలలో శాశ్వత శత్రువులు గానీ, శాశ్వత మిత్రులుగానీ ఎవరు ఉండరని, రాజకీయంగా పార్టీల మధ్య పోటీతత్వం ఉండాలి.. ఆ పోటీతత్వం గ్రామాల సమగ్ర అభివృద్ధిపై ఉండాలని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సూచించారు. హుజురాబాద్ నియోజకవర్గం కరీంనగర్ జిల్లాలో ప్రత్యేక స్థానాన్ని ఆక్రమించుకున్న నియోజకవర్గమని, మీరంత నా కొరకు కష్టపడ్డారు. మీకు ఎల్లవేళలా అండగా ఉంటానని కౌశిక్‌రెడ్డి 5మండలాల నుండి తరలివచ్చిన సర్పంచులకు భరోసా ఇచ్చారు. సర ్పంచుల పదవికాలం ఈనెల 31వ తేదితో ముగుస్తున్నదని, మీరు చేసిన సేవలకు మిమ్ములందరిని సన్మానించి, సత్కరించే బాధ్యత నాపై ఉందని కౌశిక్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే ఎన్నికలలో ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి నన్ను గెలిపించిన వారందరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో ఏ సర్పంచ్ కూడా ఆధైర్యపడవద్దని, ప్రతి ఒక్క సర్పంచ్‌కి అండగా ఉంటానని ఆయన అన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా మీ అందరి కోసం ముందుండి మళ్లి మిమ్మల్ని గెలిపించుకుంటానని కౌశిక్‌రెడ్డి వారికి అభయం ఇచ్చారు. రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పును మనందరం శిరసవహించాలని ఆ ప్రజల కోసమే.. మనం ఎప్పటిలాగ కలిసికట్టుగా పనిచేయాలని, మన ప్రభుత్వం రాలేదన్న నిరాశ ఎవరిలో ఉండకూడదని కౌశిక్‌రెడ్డి సర్పంచులకు ధైర్యం నూరిపోసారు. ఇక నుండి హుజురాబాద్ గడ్డపై ఏ ఎన్నికలు జరిగిన బిఆర్ఎస్ జెండా ఎగురవేయాలన్నారు. మనకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడానికి బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్, హరీష్‌రావులు సిద్దంగా మనకు అండగా ఉన్నారన్నారు. తన కంఠంలో ప్రాణం ఉన్నంత కాలం బిఆర్ఎస్ పార్టీని, కేసిఆర్‌ని వీడేది లేదని కౌశిక్‌రెడ్డి అన్నారు. మనమంతా ప్రజల తీర్పును గౌరవించి, రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై కలిసికట్టుగా పోరాడాలని ప్రజల మధ్యన ఉండాలని శాసనసభ్యుడు కౌశిక్‌రెడ్డి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ వస్తే మార్పు వస్తుందని చెప్పిన ఈ ప్రభుత్వం ఇప్పుడు ఒక వైపు రైతులను, మరొక వైపు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో 1లక్షల 17వేల ఎకరాల భూమి రైతులు సాగుచేస్తున్నారని, వాటికి నీళ్ల అందించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. రైతాంగానికి రైతుబంధు, దళితులకు దళితబంధు మిగతా బకాయిలు తక్షణమే చెల్లించాలని కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో 90గ్రామాల సర్పంచులను ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, జెడ్పిచైర్‌పర్సన్ కనుమల్ల విజయలు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు తక్కల్లపల్లి సత్యనారయణరావు, వాల బాలకిషన్‌రావు, ఇంద్రాసేనారెడ్డి, వైస్ ఎంపిపి తిరుపతిరావు, రమేష్, అశోక్‌లతో పాటు 90గ్రామల సర్పంచులు పాల్గొన్నారు.



# మంథని వార్త



## కమలాపూర్ లో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పాటు..

*కమలాపూర్, ప్రభాత వార్త:*

33/11 కెవి సబ్ స్టేషన్ కమలాపూర్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పరచినట్లు (సిజిఆర్ఎఫ్) టిఎస్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్‌పర్సన్ తిరుమల్ రావు తెలిపారు.



 మండలంలోని టిఎస్ ఎన్‌పిడిఎల్ విద్యుత్ వినియోగదారుల ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు మార్చటం వోల్టేజి హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీస్ పేరు మార్పు, వాడకానికన్న హెచ్చు మొత్తంలో గల బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు. ఈ ఫిర్యాదులు 19న శుక్రవారం ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 వరకు స్వీకరించబడునని తిరుమల్ రావు అన్నారు. మండలంలోని టిఎస్ ఎన్‌పిడిఎస్ విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

## బల్మూరి వెంకట్, మహేశ్ గౌడ్ ఎమ్మెల్సీలను సన్మానించిన తుమ్మేటి

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బల్మూరి వెంకట్, మహేశ్‌గౌడ్‌లను గురువారం హైద్రాబద్‌లోని అసెంబ్లీ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్సీలుగా నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న ఆధ్వర్యంలో జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు భారీగా తరలివెళ్ళారు. ఈ సందర్భంగా బల్మూరి వెంకట్, మహేశ్‌గౌడ్‌లను ఘనంగా సన్మానించగా, ఉదయం ఇంటి వద్ద బల్మూరి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ సలీం పాషా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ కో ఆర్డినేటర్ చిన్నింటి నాగేంద్ర, కాంగ్రెస్ నాయకులు వొల్లాల శ్రీనివాస్, మాధవ రావు, లింగరావు, మారపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టును పరామర్శించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి..

*వీణవంక, ప్రభాత వార్త:*



వీణవంక మండల కేంద్రానికి చెందిన ఓ దినపత్రిక పాత్రికేయుడు ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న విషయాన్ని తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గురువారం బాధితుని ఇంటికి చేరుకుని అనారోగ్యానికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆర్ధిక సహాయం అందించారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ నీల కుమార్, వైస్ ఎంపిపి రాయిశెట్టి లత శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి పద్మ మల్లయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మహేష్, వార్డు సభ్యులతో పాటు తదితరులు ఉన్నారు.

## కమలాపూర్ లో ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు..



*కమలాపూర్, ప్రభాత వార్త:*

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పెరుమాండ్ల పరుశరాములు గౌడ్ ఆధ్వర్యంలో ఎన్‌టి రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించి సామాజికంగా, రాజకీయంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం మహిళల సమాన హక్కుల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి కృషి చేసిన మహానుభావుడని కొనియాడారు. ఆయన చేపట్టిన కార్యక్రమాలు తెలుగు ప్రజల జీవితంలో ఒక మైలు రాయిగా నిలిచి పోయాయని, తెలుగు ప్రజలు ఉన్నన్ని రోజులు ఎన్‌టిఆర్ వారి గుండెల్లో నిలిచి పోతారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు పెరుమాండ్ల పరశురాములు గౌడ్, బండి కిషోర్, సల్పాల కుమార్, నంగునూరి సాగర్ బాబు, ఇనుగాల సమ్మయ్య, మాట్ల శంకర్, తుపాకుల ఐలయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వార్త నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

*గు(ర్రంపోడ్, జనవరి 18, (ప్రభాతవార్త):*



వార్త నూతన క్యాలెండర్‌ను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి ఆవిష్కరించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రిక ప్రపంచంలో నిరంతరం ప్రజాక్షేత్రంలో ప్రజలు కొరకు శ్రమిస్తూ వార్తలను పొందుపరిచి తనదైన ప్రత్యేక శైలిని ఏర్పరచుకుంటున్న పత్రికా రంగంలోనే ఒకటి వార్తా దినపత్రిక ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలోను పత్రికలు నిరంతరం కృషి చేస్తున్నాయన్నారు. నేటి సమాజంలో పత్రికల పాత్ర కీలకమైందని వాటికి స్వేచ్ఛ ముఖ్యమని పత్రికలలో పనిచేసే జర్నలిస్టులకు పత్రికలకు కూడా స్వేచ్ఛ ఉండాలని ఆయన అన్నారు. ఈ వార్తా దినపత్రిక బృందంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్‌రెడ్డి, సుల్తాన్‌పురం సర్పంచి వాడపల్లి చంద్రమౌళి, వద్దిరెడ్డిగూడెం మేకల నాగిరెడ్డి, మండల నాయకులు శాఖాజీపురం వాసులు పొలగోని బుచ్చయ్య, అందుగుల వెంకటయ్య, అందుగుల చరణ్, అందుగుల రాము, పందుల శివ, తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు వీఎస్ఆర్ పాఠశాల విద్యార్థి

*హాలియా, (ప్రభాతవార్త, జూన్ 18:*



అండర్-14 కబడ్డీ పోటీల్లో జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు హాలియాలోని వీఎస్ఆర్ పాఠశాల విద్యార్థి ఎండీ అఫ్షా ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివర్ల వెంకటయ్య గురువారం తెలిపారు. ఈనెల 16,17,18 తేదీల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జనగాంలో నిర్వహించిన 67వ తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో అండర్-14 విభాగంలో తమ పాఠశాల విద్యార్థి అఫ్షా చక్కటి ప్రతిభ కనబరచడంతో జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా జ్ఞాపికను అందుకున్నట్లు ఆయన తెలిపారు. అండర్-14 విభాగంలో జాతీయ స్థాయి కబడ్డీ పోటీకి ఎంపికైన ఎండీ అఫ్షాను పాఠశాల ప్రధానోపాధ్యాయులుతో పాటు ఉపాధ్యాయులు , తోటి విద్యార్థులు అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, తమ పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయికి ఎంపికకావడంతో తనకెంతో ఆనందంగా ఉందని ప్రధానోపాధ్యాయులు శివర్ల వెంకటయ్య తెలిపారు.

## మహిళ కార్మికులకు శిక్షణ

*నడిగూడెం,జనవరి 18 (ప్రభాతవార్త*



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ,సాధికారత కేంద్రం జిల్లా మిషన్ కోఆర్డినేటర్ చైతన్య అన్నారు. వల్లాపురం గ్రామంలో లేబర్ ఆఫీస్,నేషనల్ అకాడమి ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఏర్పాటు చేసిన తాపీ మేస్త్రి శిక్షణా శిభిరంలో గురువారం ఆమె మాట్లాడారు. మహిళలు సాధికారత సాధించే దిశగా అందుబాటులో ఉన్న పథకాలపై అవగాహన కల్పించారు. శిక్షణలో నేర్చుకున్న విషయాలను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో క రుణ సాగర్, రేవతి, తేజస్వినీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 28వ వర్ధంతి వేడుకలు

*పెన్‌పహాడ్,18జనవరి,(ప్రభాతవార్త):*

మండల పరిధిలోని అనంతారం గ్రామంలో గురువారం నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జడ్పీటిసి మామిడి అనిత అంజయ్య పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు పెను సంచలనం అని, సినిమా,రాజకీయ రంగాలలో ఆయన పేరు చెరగని ముద్ర వేసుకుందన్నారు.కథానాయకుడిగానే కాకుండా ఎన్నో ఇతర పాత్రలను పోషించి చిత్ర సీమలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారని,అదేవిదంగా పార్టీ పెట్టిన 9 నెలల్లోనే ప్రభుత్వాన్ని స్థాపించి ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకు వచ్చారని, ఇప్పుడున్న సంక్షేమ పథకాలకు ఆయనే ఆధ్యుడన్నారు.నేడు అన్ని పార్టీలు ఆయన పేరును, సంక్షేమ పథకాలను వాడుకుంటున్నాయన్నారు. ఆయన మనుషుల్లో దేవుడని,ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు ఈ కార్యక్రమంలో మామిడి వెంకన్న, మామిడి పాండు, మామిడి జానయ్య,ప్రభాకర్, మామిడి శ్రీను, అంజయ్య, కాంత చారి, మామిడి మైసయ్య, బుచ్చయ్య, చంద్రయ్య, శ్రీను,బందీసాబ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## జూనియర్ లైన్మెన్లు, ఆర్టిజన్ల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

### జి. సాయిబాబా

*నల్లగొండ అర్బన్, జనవరి 18, (ప్రభాతవార్త):*




జూనియర్ లైన్మెన్లు, ఆర్టిజన్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వేమూరి వెంకటేశ్వర్లు, జి. సాయిబాబా తెలిపారు. గురువారం పట్టణంలోని గొల్లగూడెంలోని కార్మిక సంక్షేమ భవన్ 1104 కార్యాలయంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సర్వసభ్య సమావేశము ఎస్.వెంకటయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వీస్‌లో రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారికి వెంటనే ఇంక్రిమెంట్లు పెయిడ్ హాలిడేస్ వచ్చే విధంగా చొరవ చేస్తామన్నారు. ట్రాన్స్‌కోలో నూతనంగా జూనియర్ లైన్మెన్లుగా విధులు నిర్వహిస్తున్న 100 మంది యూనియన్‌లో చేరారు. అనంతరం రీజినల్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎనుకున్నారు. టిఎస్ ట్రాన్స్‌కో అధ్యక్షునిగా ఎండి షముల్లాబ్రేక్, కార్య దర్శిగా జి.నాగరాజు, సహాయ కార్య దర్శిగా డి.రమేష్, అధనపు కార్య దర్శిగా బి. రమేష్, కోశాధికారి ఏ.లావణ్యను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో అధ్యక్షులు తులసిరామ్, ట్రాన్స్‌కో కార్యదర్శి ఎస్.బాలకృష్ణ, ట్రాన్స్‌కో వర్కింగ్ ప్రసిడెంట్ పి.నాగరాజు, ప్రాంతీయ అధ్యక్షుడు టి.జైపాల్‌రెడ్డి, ప్రాంతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు కె. సోమాచారి, ప్రాంతీయాదనపు కార్యదర్శి టి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

-కాయితీ జితేందర్ రెడ్డి

*చింతపల్లి (ప్రభాతవార్త):*

గ్రామాల అభివృద్ధే తెలంగాణ ప్రభుత్వం ధ్యేయం అని, రేవంత్ రెడ్డి చేతిలోనే తెలంగాణ సుభిక్షంగా ఉంటుందని తీదేడు సర్పంచ్ కాయితీ జితేందర్ రెడ్డి అన్నారు. చింతపల్లి మండలం, తీదేడు గ్రామంలో 20 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, డ్రైనేజీ పనులను గురువారం కాయితీ జితేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధరణిపతి రమణారావు, మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, వార్డు సభ్యులు సందే లక్ష్మయ్య, చింతకుంట్ల మమత రాకేష్, సోనాగంటి కృష్ణామాచారి, కలగొని రాజశేఖర్, శివర్ల అంజయ్య, ఈడమోని శ్రీనివాస్, శివర్ల శంకర్, దాసరి మారయ్య, బెక్కం శ్రీను, దాసరి ముత్యయ్య, శ్రీరాములు, శంకర్, మీనా రావు, ఉదుత లింగయ్య, దాసరి శ్రీశైలం, గునమోని వెంకటేష్ రెడ్డి, చంద్రయ్య, తిరుమని విష్ణు, భీమయ్య, యాదయ్య, శంకర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## పత్తికి మద్దతు ధర కల్పించాలి

*నడిగూడెం జనవరి 18 (ప్రభాతవార్త*



పత్తికి మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. వేణుగోపాలపురం గ్రామంలో గురువారం జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్వింటా పత్తికి 11వేల 500వరకు ప్రభుత్వం చెల్లించాలని కోరారు. మండలంలో ఎన్నో గ్రామాల్లో వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పత్తి సాగుచేసినందున మద్దతు ధర కల్పించాలని కోరారు. ప్రభుత్వమే నేరుగ రైతుల నుంచి పత్తి కొనుగోలు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రేక తిరుపయ్య, వెంకన్న, లక్ష్మయ్య, సంపత్, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు టిఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ , డైరీ ఆవిష్కరణ

*పెన్‌పహాడ్,18జనవరి,(ప్రభాతవార్త):*

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పిఆర్‌టియు టిఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ , డైరీని మండల విద్యాధికారి నకిరేకంటి రవి , మండల నోడల్ అధికారి ధరావత్ వస్రం గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు సంద్యాల వినోద్ మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల సమస్యల మీద దృష్టి పెట్టి బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని, సిపిఎస్‌ను రద్దు చేయాలని,పెండింగ్ నిధులను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషట్ అధ్యక్షులు నల్ల శ్రీనివాసులు, అల్లాడి సత్యనారాయణ ,అసనబాద చంద్రశేఖర్, మామిడి వెంకటయ్య, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీపాద ఉపేందర్,నంద సైదిరెడ్డి, గుణగంటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఎండి జమాల్ షరీఫ్,పత్తిపాక వెంకటేశ్వర్లు, దార నాగయ్య, మహబూబ్ అలీ, కృష్ణప్రసాద్, బొమ్మిడి కృష్ణయ్య, శ్రీకాంత్, బార్గవ్, రమేష్, విజయ్, నగేష్, సునీతదేవి, ధనలక్ష్మి, విజయ , కరుణశ్రీ, రఫియాబేగం, మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



## మైనారిటీ స్కూల్, కళాశాల అడ్మిషన్లు ప్రారంభం

- ప్రిన్సిపాల్ ఐ.భాగ్యలక్ష్మి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి పరిధిలోని మైనారిటీ స్కూల్, కళాశాలకు సంబంధించిన 2024-25 సంవత్సరానికి గాను అడ్మిషన్లు జరుగుతున్నట్లు ప్రిన్సిపాల్ ఐ.భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. మైనారిటీ పాఠశాలలో ఐదవ తరగతి, కళాశాలలో సిఈసి, ఎంఈసి గ్రూప్‌లలో అడ్మిషన్లకు అర్హులైన వారి నుంచి ఈ నెల 18 నుంచి ఫిబ్రవరి 6 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు 7331170848 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## నాణ్యమైన విద్యుత్‌ను అందిచడమే సెస్ సంస్థ లక్ష్యం

- సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి

ముస్తాబాద్, ప్రభాతవార్త.



రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే సెస్ సంస్థ లక్ష్యమని సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి అన్నారు. మండలంలోని పోతుగల్ గ్రామంలో రైతులకు లోవోల్టేజీ సమస్యను తీర్చడానికి దాదాపు 15లక్షల రూపాయల వ్యయంతో రెండు అదనపు ట్రాన్స్‌ఫార్మర్లను జడ్పిటిసి గుండం నర్సయ్య, గ్రామ సర్పంచ్ తన్నీరు గౌతమ్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లూజు లైన్ సమస్యలను తమ దృష్టికి తీసుకు రావాలని, వెంటనే మరమ్మతులు చేపట్టి పరిష్కరిస్తామని అన్నారు. మండలంలో లోవోల్టేజీ సమస్య లేకుండా రైతులకు, సెస్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యమని తెలిపారు. వినియోగదారులు సకాలంలో ఉన్న విద్యుత్ బిల్లులు చెల్లించి సంస్థకు తోడ్పడాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## పత్రికా రంగంలో వార్తకు ప్రత్యేక స్థానం

- గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



పత్రికా రంగంలో వార్త దినపత్రికకు ప్రత్యేక స్థానం ఉందని గోదావరిఖని టూటౌన్ సిఐ సూరం వేణుగోపాల్ అన్నారు. గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో గురువారం వార్త దినపత్రిక 2024 క్యాలెండర్‌ను సిఐలు సూరం వేణుగోపాల్, అఫ్జలోద్దీన్, ఎస్ఐలు చంద్రశేఖర్, ఫారుక్‌ల చేతుల మీదుగా యైటింక్లయిన్‌కాలనీ వార్త పట్టణ విలేఖరి జల్లి శంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పత్రికలు ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. వార్త పత్రిక ఎప్పటికప్పుడు వినూత్న రీతిలో వార్త కథనాలు వ్రాసి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.

## సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



రైల్వే కార్మిక సంఘాల నాయకులు ఏర్పాటు చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ జనరల్ బాడీ సమావేశంలో సౌత్ సెంట్రల జనరల్ మెనేజర్ అరుణ్ కుమార్ జైన్‌తోపాటు ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్, కాంగ్రెస్ అనుబంధ రైల్వే సంఘాలైన ఎన్ఎఫ్ఐఆర్, ఎస్‌సిఆర్ఇఎస్ సంఘాల జనరల సెక్రటరి మర్రి రాఘవయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైల్వే ప్రయాణాలు సురక్షితంగా జరుగుతున్నాయని అంటే రైల్వే కార్మికుల పాత్ర ప్రాముఖ్యమైందని అన్నారు. ప్రతి కార్మికుడు అంకిత భావంతోనే పని చేస్తున్నాడని, అలాంటి నిబద్దతతో పని చేస్తున్న కార్మికుల సమస్యల పట్ల కార్మిక సంఘాల నాయకులు ఎనలేని కృషి చేస్తున్నారని, కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే సంఘటితంగా పోరాటం చేస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని, సంఘాల నాయకులు కార్మికుల సంరక్షణ, కార్మికుల శ్రేయస్సు, కార్మికుల అభివృద్ధి లక్ష్యంగా పని చేయాలని, రాబోయే రోజుల్లో కేంద్రంలోకాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టబోతుందని, పెండింగ్‌లో ఉన్న రైల్వే కార్మికుల సమస్యలను పరిష్కారం చేస్తామని అన్నారు. సమావేశంలో ప్రముఖ నాయకులతోపాటు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి తారకరామారావు వర్ధంతి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు 26వ వర్ధంతిని జిల్లా కేంద్రంలో నందమూరి అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు ఉప్పు రాజు, పెద్దపల్లి జిల్లా టిడిపి మాజీ అధ్యక్షుడు అక్కపాక తిరుపతి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అయ్యప్ప టెంపుల్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సినీ రంగంలో తన నటన ఎంతో మంది ప్రేక్షకుల ఆధారాభిమానాలను చురగొనడమే కాకుండా తెలుగుదేశం పార్టీని స్థాపించి, తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని అన్నారు. ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో ఆయనను ఎప్పుడూ చిరస్థాయిలో నిలిచేలా చేశాయని అన్నారు. కార్యక్రమంలో సారయ్య గౌడ్, ఎల్.రాజయ్య, గంట రాములు, సయ్యద్ మస్రత్, బొడ్డుపల్లి శ్రీను, భూతగడ్డ సంపత్, దొడ్డుపల్లి జగదీష్, కళ్యాణ్, బొడ్డుపల్లి రమేష్, కొప్పుల మురళీరాజు, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# నేతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

- బండి సంజయ్‌పై మండిపడ్డ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.



నేతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వస్త్ర పరిశ్రమపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై ఆది తీవ్ర స్థాయిలో మండి పడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2004 సిరిసిల్లలో టెక్స్‌టైల్ పార్క్ తీసుకొచ్చి పరిశ్రమలు నెలకొల్పే విధంగా చేసి వస్త్ర పరిశ్రమలు అభివృద్ధి పరిచింది కాంగ్రెస్ పార్టీ అని చెప్పారు. తెలుగుదేశం పార్టీ నిర్లక్ష్యంతో అనేక మంది నేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్. రాజశేఖర్ రెడ్డి నేత కార్మికుల ఆత్మహత్యలను గుర్తించి సిరిసిల్లకు ప్రత్యేకమైన ప్యాకేజీ అందించారని మాట్లాడారు. ఆత్మహత్య చేసుకున్న కార్మికులకు 1.50లక్షల ఎక్స్‌గ్రేషియా, 50 సంవత్సరాలకే నేతన్నకు పెన్షన్, 50శాతం పవర్ సబ్సిడీ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు. సిరిసిల్లకు ప్రత్యేకమైన ప్యాకేజీ ద్వారా మహిళా గ్రూప్‌లకు 5లక్షల వడ్డీ లేని రుణాలు, రాజీవ్ విద్యా మిషన్ (ఆర్‌విఎం) ద్వారా వస్త్రాన్ని తయారు చేసే ఆర్డర్‌ను సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఇచ్చింది కాంగ్రెస్ అన్నారు. తెలంగాణలోనే మొట్టమొదటి టెక్స్‌టైల్ పార్క్‌ను తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. మరో నాలుగు మాసాల్లో కొల్పోతున్న ఎంపీ బండి సంజయ్ పదవీ కాలంలో కేంద్రం నుంచి ఒక్క రూపాయి కూడా వస్త్ర పరిశ్రమకు సహకారం చెయ్యలేదని ధ్వజమెత్తారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా బండి సంజయ్ లేఖ ఉందని అన్నారు. సిరిసిల్ల నేతన్నల కోసం 13వేల అంత్యోదయ కార్డులను అందజేయడమే కాకుండా రాజీవ్ విద్యా మిషన్ ద్వారా పాలిస్టర్ పరిశ్రమ ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం చెల్లించని బిల్లులను కూడా చెల్లించేందుకు ప్రయత్నిస్తున్న సందర్భంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ల కోసమే బిజెపి నాయకులు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 20వేల మంది కార్మికులున్న ఈ ప్రాంతం నుంచి వినోద్ కుమార్, బండి సంజయ్ కలిసి కాకతీయ టెక్స్‌టైల్‌ను వరంగల్‌కు తరలించింది మీరు కాదా అని ప్రశ్నించారు. జిఎస్‌టి పేరుతో నేతన్నలపై భారం మోపుతుంది బిజెపి ప్రభుత్వమే అని అన్నారు. ఎంపీగా రాష్ట్ర అధ్యక్షుడిగా బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న బండి సంజయ్ ఎందుకు జిఎస్‌టిని తొలగించేందుకు నిబద్ధతతో లేదని అన్నారు. 45 రోజులు కూడా గడవని ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. మీకు చాతనైతే వస్త్ర పరిశ్రమ మీద ఉన్న జిఎస్‌టిని వెంటనే ఎత్తివేయించాలని అన్నారు. కార్మికుడే ఓనర్ అయ్యే పథకాన్ని తీసుకు వస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో కొంత మందికి మాత్రమే లబ్ది జరిగిందని, ప్రక్షాళన చేసే దిశగా ప్రభుత్వం ఆలోచనలో ఉందని అన్నారు. ఎంపీగా మీ బాధ్యతగా మెగా టెక్స్‌టైల్ క్లస్టర్‌ను సిరిసిల్లకు తీసుకొస్తే దానికి కావాల్సిన మిగతావన్నీ రాష్ట్ర ప్రభుత్వం చూసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, నాయకులు చిలుక రమేష్, కనికరపు రాకేష్, వస్తాదికృష్ణ గౌడ్, పులి రాంబాబు, వంగల శ్రీనివాస్, ముంజ ఉమేందర్, ముప్పిడి శ్రీధర్, చిలివేరి శ్రీనివాస్ గౌడ్, ఎర్ర శ్రావణ్, రెగ్జిన్ శ్రీనివాస్, జమున, సాయి తదితరులున్నారు.

## నేడు గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని శుక్రవారం వేములవాడ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ దుమ్ము అంజయ్య తెలిపారు. జాతీయ మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకంలో భాగంగా రూపాయలు 20లక్షలతో నిర్మించిన భవనాన్ని ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.

# వామ్మో... కంపు

- పడకేసిన పారిశుధ్యం - ముస్తాబాద్-పోతుగల్ రహదారి పక్కన పేరుకుపోయిన చెత్తా చెత్తారం
- ఈగలు, దోమలు, పందుల స్వైర విహారం
- వాహనదారులు, వాకింగ్ వెళ్లే వారికి తలెత్తుతున్న ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు - వ్యాధులు ప్రబలే అవకాశం

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ఆ రహదారి గుండా జనం వెళ్లేందుకు జంకుతున్నారు. అటుగా వెళ్లాల్సి వస్తే వామ్మో... కంపు అంటూ ముక్కు మూసుకొని పోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఆ ప్రాంతంలో పూర్తిగా పారిశుద్ధ్యం పడకేసింది. ముస్తాబాద్ మండలంలోని ముస్తాబాద్-పోతుగల్ వెళ్లే ప్రధాన రహదారి వద్ద ఈ పరిస్థితి దాపురించింది. చెత్తా చెదారం, కోళ్ల, మేకలు, గొర్రెల కలేబరాలు ఇక్కడ పడేయంతో అవి కుల్లి ఈ పరిస్థితి ఏర్పడుతుంది. పూర్తిగా అక్కడ దుర్గంధం వెదజల్లుతుంది. దీంతో ఈగలు, దోమలు, పందులు స్వైర విహారం చేస్తున్నాయి. అయితే ఈ రహదారి గుండా నిత్యం వేలాది వాహనాలతో ప్రజలు రాకపోకలు కొనసాగిస్తారు. అంతేగాకుండా ఉదయాన్నే చాలా మంది వాకింగ్ సైతం చేస్తుంటారు. ఈ రహదారి గుండా వెళ్లే సమయంలో ఈ క్రమంలో ఆ ప్రాంతానికి చేరుకోగా పూర్తిగా దుర్గంధం వెదజల్లడంతో వాహనదారులు, వాకింగ్ వెళ్లే



వారు, కాలినడక వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఒకవైపు దుర్గంధం, మరోవైపు ఈగలు, దోమలు, పందుల స్వైర విహారంతో అక్కడికి వెళ్లే వారికి వ్యాధులు ప్రబలే అవకాశం కూడా ఉంది. ఈ పరిస్థితి చాలా రోజుల నుంచి ఇలానే ఉన్నప్పటికీ అధికారులెవరూ పట్టించుకోవడం లేదు. కొన్ని నెలల నుంచి అక్కడ చెత్తా చెదారం పేరుకుపోయింది.

అంతేగాకుండా కోళ్ల, మేకలు, గొర్రెల జంతు కలేబరాలను తినేందుకు అక్కడ వీధి కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. ఈ క్రమంలో అటు వెళ్లే వాహనదారులు, కాలినడక వెళ్లే వారిపై అవి దాడికి దిగుతున్నాయి. దీంతో ఆ రహదారి గుండా వెళ్లాలంటే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్కడ చెత్తా చెదారాన్ని, జంతు కలేబరాలను తొలగించి, పారిశుద్ధ్య పనులు చేపట్టాలని వాహనదారులు, కాలినడకన వెళ్లే వారు, ప్రజలు కోరుతున్నారు.



# డిజిఎం సివిల్‌కు సివిల్ డిపార్ట్‌మెంట్ నూతన ఫిట్ కమిటీ పరిచయం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియా సివిల్ డిజిఎంకు ఏఐటియుసి సివిల్ డిపార్ట్‌మెంట్ నూతన ఫిట్ కమిటీని బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్ గురువారం పరిచయం చేశారు. డిపార్ట్‌మెంట్ సెక్రటరీగా నాగుల శ్రీనివాస్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీగా కె.సదా శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బదావత్ శ్రీనివాస్, డెలిగేట్స్‌గా ఎం.మొగిలి, డి.ఓదెలును పరిచయం చేశారు. కార్యక్రమంలో అధికారులు రాజు, రాధాకృష్ణ, బ్రాంచి ఉపాధ్యక్షులు బి.అన్నారావు, బ్రాంచి సహాయ కార్యదర్శి బి.శ్యాంసన్, జిఎం ఆఫీస్ సెక్రటరీ సిహెచ్.మహేందర్, పండిట్ బాబు, వెంకటేష్, నాయకులు తదితరులున్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



నట సార్వభౌమ, టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ 28వ వర్ధంతిని టిడిపి నాయకులు, ఆయన అభిమానుల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. గోదావరిఖనిలోని టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల ఏడు కొండలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రామగుండంలోని తబితా పిల్లల ఆశ్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల ఏడు కొండలు, 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పి మహనీయుడు ఎన్టీఆర్ అని, ఆయన ముఖ్య మంత్రిగా తెలుగు రాష్ట్ర ప్రజల కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించారని, తెలుగు ప్రజల గుండెల్లో ఆయన ఎప్పుడూ నిలిచి ఉంటారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సల్ల రవీందర్, ముదిగంటి దామోదర్ రెడ్డి, నరెడ్డి స్వరాజ్యం, బరిగెల కళావతి, చిట్యాల అశ్విని, మాటేటి లక్ష్మి, రామగిరి రాజేశ్వరి, కంది చంద్రయ్య, పెగడపల్లి రాజనర్సు, చిటికెల రాజలింగు, చెవ్వ మల్లయ్య, కొండి శ్రీనివాస్, సుందిళ్ల స్వామి, కొండి కృష్ణ, ఇంతియాజ్, ప్రసాద్, సంతోష్ తదితరులున్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం వెంటనే 22వ జీవోను గెజిట్ చేసి జీతాలు పెంచాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం వెంటనే 22వ జీవోను గెజిట్ చేసి జీతాలు పెంచాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్ డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 2 యైటింక్లయిన్‌కాలనీలో యూనియన్ ఆధ్వర్యంలో సెక్షన్ కార్యదర్శి రామగిరి మధునమ్మ, కాస్పేట రాజేశ్వరి అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం గురువారం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 2021 సంవత్సరం జూన్ నెలలో ఐదు జీవోలను తీసినారని, కానీ బొగ్గు పరిశ్రమలో పని చేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులకుజీతాల పెంపుదల కోసం తెలంగాణ రాష్ట్రం వస్తే మాబతుకులు బాగుపడతాయని, జీతాలు పెరుగతాయని అన్నారు కానీ పది సంవత్సరాలు గడిచినప్పటికీ కూడా ఏ ఒక్క రోజూ కూడా సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచిన పాపాన పోలేదని అన్నారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఐదు



జీవోల్లో 22వ జీవోను గెజిట్ చేసి సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు వేతనాలుపెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఈ.లింగయ్య, అక్కపాక రాయమల్లు, జి.కొమురమ్మ, సామిరాణి, రజిత, లింగయ్య, నాగరాజు తదితరులున్నారు.

# అత్యుత్తమ జిపిఎ సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారం

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ముస్తాబాద్ మండలంలోని ఆవునూర్ జడ్పిహెచ్ఎస్‌లో విద్యనభ్యసించి, ఎస్ఎస్‌సిలో అత్యుత్తమ జిపిఎ సాధించిన గన్నె సంతోష్‌కు 3వేల రూపాయలు, కర్రోళ్ల దుర్గాభవానికి 1500 రూపాయలు, బోయిని వెన్నెలకు 1500 రూపాయల నగదు పురస్కారంతోపాటు మెమొంటో అందించి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. జన పాల సాహితీ సాంస్కృతిక సంస్థ డాక్టర్ జనపాల శంకరయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సభాధ్యక్షులు హెడ్ మాస్టర్ మద్దికుంట లక్ష్మణ్, సర్పంచ్ బద్ది కల్యాణి భాను, ఎంపిటిసి సొల్ల లలిత క్రాంతిల చేతుల మీదుగా అత్యుత్తమ జిపిఎ సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారం అందజేశారు. వారికి శాలువా కప్పి ఘనంగా సత్కరించి, మెమొంటోలను అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శారద, పర్శ రాములు, గణేష్, విశ్వనాథ్, సువర్ణ, కవిత, మనోహర్, ప్రభాకర్, ఉమ, సురేష్, సిబ్బంది అనురాధ, శేఖర్, శంకర్ తదితరులున్నారు.

# టిడిపి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 28వ వర్ధంతి కార్యక్రమం

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని గాంధీ నగర్‌లోని టిఎన్‌టియుసి కార్యాలయంలో టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ 28వ వర్ధంతి సభను గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రామగుండం నియోజక వర్గ టిడిపి ఇన్‌ఛార్జి పెద్దపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ టిడిపిని స్థాపించి, బడుగు, బలహీన వర్గాలకు ఎనలేని సేవ చేశారని, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచం నలుమూలలా చాటాడని, ఆయన చేసిన పథకాలే నేటిప్రభుత్వాలు పేర్లు మార్చుకొని ప్రజలకు కొనసాగిస్తున్నాయని అన్నారు. తెలుగు ప్రజలందరూ ఎన్టీఆర్‌ను చిరస్థాయిగా గుర్తుంచుకుంటారని అన్నారు. అనంతరం గోదావరిఖని ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. టిడిపి కార్యాలయంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కోటగిరి పావయ్య, సంగేపు రాజు, హనుమ రాజమల్లు, నగునూరి రాజయ్య, గుండబోయిన ఓదెలు, ఎండి.వాజీద్, కంది చంద్రయ్య, సుందిళ్ల స్వామి, విక్రమ్, పాత నర్సింగ్, నర్సయ్య, రాజేందర్, నారాయణ తదితరులున్నారు.



# మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి రాష్ట్ర నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



పెద్దపల్లి మండలం దేవునిపల్లి గ్రామంలో కనుకుంట్ల శ్రీనివాస్ స్వరూప కుమారుడు కనుకుంట్ల రాజేష్ (18) గత కొన్ని రోజుల క్రితం అకాల మరణం చెందారు. మృతుడు కనుకుంట్ల రాజేష్ ఇంటికి వెళ్లి వారి చిత్ర పటానికి బిజెపి రాష్ట్ర నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్ పూలమాలలు వేసి నివాళి అర్పించి, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. కార్యక్రమంలో నాయకులు అడిగొప్పుల మోహన్, దుర్శేట్టి అనుదీప్, పెండ్యాల కుమార్, గోట్రాల స్వామి, ఆరే గణేష్ గౌడ్, రవిశెట్టి కుమార్, రాచకొండ రాజమౌళి, దాడి శివమణి, సమీర్, గడ్డం విష్ణు, జి.లక్ష్మణ్ తదితరులున్నారు.

# పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ సత్తా చాటాలి..

## గ్రూప్ రాజకీయాలు చేస్తే కఠిన చర్యలు.. ఒడితల ప్రణవ్

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ కష్టపడి పనిచేసే నేతలకు, కార్యకర్తలకు ఎప్పుడు తగిన గుర్తింపు ఉంటుందని, రేపు జరగబోయే పార్టీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని, గ్రూప్ రాజకీయాలు విడనాడలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబు అన్నారు. గురువారం జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో జరిగిన ముఖ్య కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రణవ్‌బాబు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ప్రణవ్‌బాబు మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, కలిసికట్టుగా మనమందరం సీనియర్ నాయకులు, కార్యకర్తలతో ముందుకు సాగాలని, కాంగ్రెస్ పార్టీలోని కొత్తవారిని తీసుకుని, శక్తివంతమైన నాయకులను తయారుచేయాలని ప్రణవ్‌బాబు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి శ్రీకారం చుట్టిందని, ముందుగా వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని ఈ సందర్భంగా ప్రణవ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు పనిచేసిన వారికే.. రెడ్ కార్పెట్ వేయడం జరిగిందని, పైరవీలకు తావు ఉండదని ప్రణవ్‌బాబు స్పష్టం చేసారు. పార్టీ కోసం పనిచేసేవారికి పదవులు వస్తాయని, రాష్ట్ర పిసిసి నాయకత్వం ఒక సర్వే చేస్తుందని, ఆ సర్వేలో మనందరి పనితనం గుర్తిస్తారని ఆయన అన్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో అభ్యర్థి గెలుపునకు కష్టపడ్డ వారిని గుర్తించాలని, నామినేటెడ్ పదవులు కల్పించాలని పలువురు సీనియర్ కాంగ్రెస్ నేతలు విజ్ఞప్తి చేసారు. దానికి స్పందించిన నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్‌బాబు మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని, మనకు పోటీగా బిజెపి పార్టీ ఉంటుందని, ఇప్పటికే ఆ పార్టీ వాళ్లు అయోధ్యరాముని అక్షితలు అంటూ ప్రచారం మొదలుపెట్టారని ప్రణవ్‌బాబు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన న్యాయం జరుగుతుందని, గతంలో నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామంలో బూత్ స్థాయి కమిటీ నుండి నియోజకవర్గ స్థాయి వరకు కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుల్లూరి సదానందం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అరుకాల వీరేశలింగం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగపాణి, రాచపల్లి రమేష్, పింగిలి రాకేష్, పర్శురాము, పర్లపల్లి నాగరాజులతో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మేదరులు రాజకీయంగా బలోపేతం కావాలి..

## క్యాలెండర్ ఆవిష్కరణలో మాజీ మంత్రి ఈటల

**జమ్మికుంట, (హుజురాబాద్ ఆర్సీ) ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మేదరి(మహేంద్ర) కులస్తులు రాజకీయంగా వెనుకబడి ఉన్నారని, మరింత కలిసికట్టుగా ఉండి రాజకీయాలలో రాణించాలని అప్పుడే ఆ సామాజిక వర్గం బలోపేతం అవుతుందని రాష్ట్ర మాజీ మంత్రి, బిజెపి నేత ఈటల రాజేందర్ అన్నారు. గురువారం ఇల్లందకుంట మండలంలోని లక్ష్మాజీపల్లి గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మేదరి కులస్తుల 2024 ఆ సంఘం క్యాలెండర్‌ను ఈటల రాజేందర్, జమ్మికుంట జెడ్పిటిసి శ్రీరాం శ్యాంల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ



గ్రామాలలో అన్ని సామాజిక వర్గాలు రాజకీయంగా బలోపేతం కావాల్సిన అవసరం ఉందని, మేదరి కులస్తులు ఇంక ఆ వృత్తిని నమ్ముకుని జీవిస్తున్నారని అన్నారు. వారి పిల్లలకు విద్యారంగంలో సమూచిత స్థానం కల్పించవల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ప్రతి యేటా మేదరి కులస సంఘం పేరిట క్యాలెండర్‌ను ముద్రించి, ఆవిష్కరించడాన్ని ఈటల కొనియాడారు. ఈ కార్యక్రమం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మదిరె రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎల్లారెడ్డి, మండల పరిషత్ వైస్ ఎంపిపి ఎర్రబెల్లి సంపత్‌రావు, సీతారామచంద్రస్వామి ఆలయ మాజీ చైర్మన్ కంకణాల సురేందర్‌రెడ్డిలతో పాటు పలువురు బిజెపి నేతలు, కార్యకర్తలు, మేదారి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కి వినతి

**మల్యాల, ప్రభాత వార్త:**

మల్యాల మండలం బల్వంతపూర్ గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ గ్రామానికి చెందిన పలువురు గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను కోరారు. ఈ మేరకు గ్రామానికి చెందిన వివిధ సమస్యలపై నిధులు మంజూరు కోరుతూ వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ విభాగం ఉపాధ్యక్షురాలు షేర్ల పద్మ, కోను తిరుపతి, కాసర్ల రాజు, కాసర్ల రాజేష్, కట్ట రవి, కోటి నారాయణ, వడ్ల రాజు, గడికొప్పుల మల్లయ్య, జంగిలి కనకయ్య, కిష్టయ్య, సురేష్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం బియ్యం అందజేసిన ఎంపిపి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



ఇల్లందకుంట మండలంలోని బూజునూరు గ్రామంలో ఇటీవల మృతిచెందిన మృతుల కుటుంబ సభ్యులకు ఇల్లందకుంట ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్ బియ్యం ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడు ఈశ్వరయ్య దశ దినకర్మ కోసం మృతుని కుటుంబ సభ్యులకు రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. సీతమ్మ మల్లయ్య లకు 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ భూపవేన మల్లయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ ఎగ్గేటి జగన్, బూర్గుల ఐలయ్య, మచ్చర్ల చంద్రయ్య, కిరణ్, రేణిగుంట పూర్ణ, శ్యామ్ సుందర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు మల్యాలలో భూ సేకరణ.... ఆక్షేపణలపై విచారణ

**మల్యాల, ప్రభాత వార్త:**

జాతీయ రహదారి నాలుగు లైన్ల నిర్మాణం కోసం మల్యాల మండలంలో భూ సేకరణలో ఆక్షేపణలపై ఈనెల 18న మల్యాలలోని రైతు వేదికలో అధికారులతో విచారణ నిర్వహించడం జరుగుతుందని మల్యాల తహశీల్దార్ మునీందర్ తెలిపారు. జాతీయ రహదారి నిర్మాణ పనుల కోసం మండలంలోని రాజారం, పోతారం, నూకపల్లి, ముత్యంపేట గ్రామాల వారు తమ సమస్యలను ఈ సదస్సులో పరిష్కరించుకునేందుకు అవకాశం ఉందన్నారు. భూ నిర్వాసితులు తమ భూములకు సంబంధించిన డాక్యుమెంట్లను ఒరిజినల్ తో పాటు జిరాక్స్ ప్రతులతో సంబంధిత భూ యజమాని లేదా వారి న్యాయవాది ద్వారా కూడా హాజరు కావచ్చునని, ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## జనవరి 22న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికార సెలవు ప్రకటించాలి

**ఎలిగేడు, ప్రభాతవార్త :**



ఈ నెల 22న అయోధ్యలోని రామమందిరం ప్రారంభోత్సవం జరుగుతున్న సందర్భంగా ఆ రోజుల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికార సెలవు దినంగా ప్రకటించాలని ఎలిగేడు మండల ఆర్యవైశ్య ప్రధాన తాటిపల్లి సతీష్‌బాబు అన్నారు. గురువారం ఆయన ఎలిగేడులో మాట్లాడుతూ హిందువుల ముఖ్య ప్రదేశమైనా అయోధ్యలో శ్రీరాముని గుడి ప్రారంభోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో కుటుంబ సభ్యులతో పండుగ వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని అందుకుగాను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారిక సెలవు దినంగా ప్రకటించాలని ఆయన కోరారు.

## పిఆర్‌టియూ-టిఎస్ ఎలిగేడు మండల శాఖ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

**ఎలిగేడు, ప్రభాతవార్త :**



పిఆర్‌టియూ-టిఎస్ తెలంగాణ క్యాలెండర్‌ను గురువారం పిఆర్‌టియూ మండల అధ్యక్షుడు బొల్లం ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొల్లం ప్రవీణ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పిఆర్‌టియు సంఘం ముందుండి పోరాడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ప్రసాద్, అసోసియేట్ అధ్యక్షుడు జడల సత్యనారాయణ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు దేవేందర్‌రావు, ఉపాధ్యాయులు గంగారెడ్డి, లావణ్య, జ్ఞానేశ్వర్‌లు పాల్గొన్నారు.

## డిఏలను వెంటనే విడుదల చేయాలి

### - డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పిడి సంతోష్‌రెడ్డి



**ఎలిగేడు, ప్రభాతవార్త :**

పెండింగ్‌లో ఉన్న మూడు డిఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్పిడి సంతోష్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఎలిగేడు మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల సుల్తాన్‌పూర్‌లో 2024 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ప్రమోషన్లు బదిలీలను చేపట్టాలని, 317 జిఓ బాధితులు అందరికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో డిటిఎఫ్ రాష్ట్ర పి.వెంకటేశ్వర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఎం రామ్మోహన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.నరేంద్రచారి, డిటిఎఫ్ నాయకులు వెంకటేశ్వర్లు, రాములు, ఉపాధ్యాయులు సంధ్య, బా కృష్ణ, వేణు, కుమారస్వామి, తిరుపతి, పద్మ, బాలకృష్ణ, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

చందుర్తి, ప్రభాతవార్త.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్ స్ యూనియన్ జిల్లా కన్వీనర్ మీసం లక్ష్మణ్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో మండల విద్యా వనరుల కేంద్రంలో గురువారం నిరసన తెలిపారు. ఈ నెల 4వ తేదీన సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగే నిరసన ప్రదర్శన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో మధ్యాహ్న భోజన కార్మికులు పాఠశాలల్లో వంట చేస్తున్నారని, వారి సమస్యను పరిష్కరించాలని అన్నారు. కోడి గుడ్డుకు ప్రభుత్వం ఐదు రూపాయలు చెల్లించగా, మార్కెట్‌లో కోడి గుడ్డు ధర ఏడు రూపాయలు



ఉందని, దీంతో కార్మికులు నష్టపోతున్నారని, కావునా కోడి గుడ్లను ప్రభుత్వమే సరఫరా చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు పది వేల రూపాయల వేతనం ఇస్తామని హామీ ఇచ్చిందని, వెంటనే అమలు చేయాలని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఫిబ్రవరి 4వ తేదీన సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా నుంచి పద్మశాలి కల్యాణ మండపం వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మధ్యాహ్న భోజన కార్మికులు తరలి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు మర్రి విజయ, లింగంపల్లి లక్ష్మి, పెరక రేణుక, పిట్టల లక్ష్మి, మల్లవ్వ తదితరులున్నారు.

# సర్పంచ్‌ల బిల్లుల కోసం పోరాడుతామని అనడం హాస్యాస్పదం

## - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి

ముస్తాబాద్, ప్రభాతవార్త.

సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ మూడు రోజుల క్రితం సిరిసిల్లలో సర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి, సర్పంచ్‌ల బిల్లుల కోసం పోరాడుతామని అనడం హాస్యాస్పదమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి అన్నారు. ముస్తాబాద్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఐదు సంవత్సరాలుగా సిరిసిల్ల నియోజక వర్గంలోని సర్పంచ్‌లు తమ బిల్లుల కోసం కెటిఆర్‌ను కలిసి వారి సమస్యలు చెప్పుకుందామని ఎన్నిసార్లు వెళ్లిన ఒక సర్పంచ్‌కి కూడా అపాయింట్మెంట్ ఇవ్వని కెటిఆర్ బిల్లులు చెల్లించకుండా ఆ బిల్లులను వేరే వైపు మరలించి, ఇప్పుడు బిల్లుల కోసం పోరాడుతా అని అనడం దుర్మార్గమని అన్నారు. సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ సంక్షోభానికి కెటిఆర్, బండి సంజయే కారణమని అన్నారు. ఇప్పటి వరకు దాదాపను 200 కోట్ల రూపాయల బతుకమ్మ చీరలకు సంబంధించిన బిల్లులు చెల్లించకుండా జాప్యం చేసి, వారిని మరింత ముంచారని అన్నారు. కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్ వస్త్ర పరిశ్రమ కోసం ఏం చేశారో చెప్పాలని అన్నారు. గతంలో పార్లమెంట్ సభ్యుడుగా, ఇప్పటి మంత్రి పొన్నం ప్రభాకర్ ఎంతో కృషి చేసి, ఎన్నో నిధులు తీసుకొచ్చి, సిరిసిల్లలో నేతన్నల కోసం టెక్స్‌టైల్ పార్కును తెచ్చారని, కానీ మీరు మాత్రం మతాన్ని వాడుకుంటూ ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాబోయే పార్లమెంట్



ఎన్నికల్లో ఈ రెండు దోస్త్ పార్టీలకు ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు తాడేపు కొమురయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సింలు, బిసి సెల్ మండల అధ్యక్షులు శీల ప్రశాంత్, పిఏసిఎస్ డైరెక్టర్ దేవేందర్, మద్దికుంట గ్రామ శాఖ అధ్యక్షులు కొండయ్య, యూత్ మండల అధ్యక్షులు రంజాన్ నరేష్, సీనియర్ నాయకులు ముద్దం రాజిరెడ్డి, ఉచ్చిడి బాల్ రెడ్డి, మామిండ్ల ఆంజనేయులు, తలారీ శ్రీనివాస్, సత్యం గౌడ్, దశరథం, నవీన్ గౌడ్, రాకేష్ తదితరులున్నారు.

# రాజన్న ఆలయంలో రామ పాదుకలకు ప్రత్యేక పూజలు

వేములవాడ, ప్రభాతవార్త.

అయోధ్య రామ మందిరంలో రామ పాదుకలకు ప్రత్యేక పూజలు, సరయు నదిలో అభిషేకాలు చేసి తలపై పెట్టుకొని 20 మంది భక్తులు కాలినడకన వేములవాడకు గురువారం చేరుకున్నారు. రామ పాదుకలకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశాన్ని, ధర్మాన్ని రాబోయే తరాలకు అందించటానికి రామ పాదుకలతో పాదయాత్ర చేస్తున్నామని చిలుకూరు బాలాజీ, ఆలయ అర్చకులు సురేష్ అత్మరాం మహారాజ్ మహాదాసి తెలిపారు. ఈ నెల 22న అయోధ్య రామ మందిరంలో ప్రారంభ కార్యక్రమంలో ఈ పాదుకల ప్రతిష్టాపన జరుగుతుందని



చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ తిరుపతి రావు, ఉద్యోగులు అశోక్ తదితరులున్నారు.

# శ్రీరాముని విజయయాత్ర కరపత్రం ఆవిష్కరణ



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టాపనను పురస్కరించుకొని పట్టణంలో చేపట్టే శోభయాత్ర కరపత్రాలను స్థానిక వాసవీ కళ్యాణ భవనంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అర్చకులు పాలెపు రాముశర్మ మాట్లాడుతూ ఈ నెల 22న శ్రీ రామ కళ్యాణంతో పాటూ శోభాయాత్ర నిర్వహిస్తున్నామని, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్చకులు త్రిపాఠి, స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీవేంకటేశ్వరాలయంలో స్వచ్ఛ తీర్థప్రచారం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



స్వచ్ఛ భారత్ మిషన్ ప్రవేశపెట్టిన స్వచ్ఛ తీర్థప్రచారం జనవరి 14నుండి జనవరి 21వరకు కొనసాగే కార్యక్రమంలో భాగంగా దేశంలో ఉన్న పుణ్యక్షేత్రాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు శుభ్రపరుచుకోవాలని పిలుపునిచ్చారు. దీనిలో భాగంగా పట్టణంలోని అతిపురాతనమైన ఆలయం శ్రీవేంకటేశ్వరాలయ ఆవరణలో కోరుట్లకు చెందిన యూత్ సభ్యులు, యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మందిరాన్ని శుభ్రపరిచారు.

# పెద్దాపూర్ మోడల్ స్కూలు నందు ఆరవతరగతి ప్రవేశాలకు దరఖాస్తులు

జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలోని మోడల్ స్కూల్లో 2024-25 సవంత్సరానికి 6,7,8,9,10 వ తరగతి,దరఖాస్తుల కోసం ఆహ్వానిస్తున్నామని,ఇట్టి దరఖాస్తులు 19 జనవరి 2024 నుండి ఫిబ్రవరి 22 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని,టిఎస్ మోడల్ స్కూల్ వైబ్సైట్లో పెద్దాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పద్మ శ్రీ తెలిపారు. ఆరవతరగతి లో 100 సీట్లు,7వ తరగతిలో 70 సీట్లు,8వ తరగతిలో 46 సీట్లు,9వ తరగతిలో 35 సీట్లు ఉన్నాయని అన్నారు.

రాజన్న ఆలయంలో రామ పాదుకలకు ప్రత్యేక పూజలు

వేములవాడ, ప్రభాతవార్త.

అయోధ్య రామ మందిరంలో రామ పాదుకలకు ప్రత్యేక పూజలు, సరయు నదిలో అభిషేకాలు చేసి తలపై పెట్టుకొని 20 మంది భక్తులు కాలినడకన వేములవాడకు గురువారం చేరుకున్నారు. రామ పాదుకలకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశాన్ని, ధర్మాన్ని రాబోయే తరాలకు అందించటానికి రామ పాదుకలతో పాదయాత్ర చేస్తున్నామని చిలుకూరు బాలాజీ, ఆలయ అర్చకులు సురేష్ అత్మరాం మహారాజ్ మహాదాసి తెలిపారు. ఈ నెల 22న అయోధ్య రామ మందిరంలో ప్రారంభ కార్యక్రమంలో ఈ పాదుకల ప్రతిష్టాపన జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ తిరుపతి రావు, ఉద్యోగులు అశోక్ తదితరులున్నారు.

# "వార్త" జాతీయ దినపత్రిక క్యాలేండర్ ఆవిష్కరణ

కోరుట్ల, ప్రభాతవార్త



ప్రముఖ "వార్త" జాతీయ దినపత్రిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన సంవత్సరం -2024 క్యాలేండర్‌ను కోరుట్ల ఎమె మ్లే య కల్వకుంట్ల సంజయ్‌కుమార్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్‌లు గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న వార్త దినపత్రిక యాజమాన్యానికి, స్థానిక రిపోర్టర్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ముక్కెర చంద్రశేఖర్, వార్త కోరుట్ల ఆర్సీ ఇంచార్జీ రాజేంద్రప్రసాద్, రిపోర్టర్లు నాగేశ్వర వరప్రసాద్, ఎనుగంటి రవి, రాచర్ల విజయ్, అశోక్‌కుమార్‌లతో పాటూ ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# బృందావన్ గార్డెన్ కొరకు రూ. 5లక్షల ప్రొసిడింగ్ అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలో అభినవ శబరిమలగా పిలువబడే శ్రీఅయ్యప్ప దేవాయలంలో బృందావన్ గార్డెన్, కమ్యూనిటీ హాల్ అభివృద్ధి కొరకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ రూ. 5లక్షల ప్రొసిడింగ్ అందజేశారు. గత నెల 27న శ్రీఅయ్యప్పస్వామి ఆలయ మహా జాతరకు విచ్చేసిన ఎంపీ అరవింద్ పడిపూజలో పాలుపంచుకొని ఆలయ అభివృద్ధికి పాటుపడుతానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రూ. 5లక్షల ప్రొసిడింగ్ పత్రాన్ని అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆలయ శాశ్వత గౌరవాధ్యక్షుడు చిదురాల నారాయణ గురుస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్షాపరులు గిన్నెల శ్రీకాంత్, తులసి కృష్ణ, కనపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికబద్ధంగా సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో/గోదావరిఖని, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతరలో పాల్గొనే భక్తులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రణాళికబద్ధంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అంతర్గాం మండలంలోని గోలివాడలో సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ గోదావరిఖని, అంతర్గాం, గోలివాడ ప్రాంతంలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి శ్రీ సమ్మక్క సారలమ్మల జాతరను నిర్వహిస్తున్నామని, ఫిబ్రవరి 21 నుంచి ఫిబ్రవరి 24 వరకు జిల్లాలో నిర్వహించే జాతరలో లక్షల సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవార్లను దర్శించుకుంటారని, ఈ జాతరను విజయవంతంగా నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని అన్నారు. సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ఏర్పాట్లు, జాతర నిర్వహణ గ్రౌండ్‌ను ఎన్టీపీసీ సమన్వయంతో శుభ్రం చేయాలని, జాతరకు వచ్చే భక్తులకు పార్కింగ్ సౌకర్యం, క్యూలైన్లు, అవసరమైన టాయిలెట్లు ఏర్పాటు,



షావుల ఏర్పాట్లు, మొదలగు ప్రతిపాదనలు జనవరి 19 శుక్రవారం లోగా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జాతర నిర్వహణ కమిటీ చైర్మన్ హనుమాన్ రెడ్డి, ఎంపిపి, జడ్పిటిసిలు, తహశీల్దార్ రాంమోహన్, ఎండిపిఓ యాదగిరి, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

# డంపింగ్ యార్డ్ ప్రతిపాదనలను త్వరితగతిన సమర్పించాలి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** నిర్దేశించిన స్థలంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ప్రతిపాదనలను త్వరితగతిన సమర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగుండం మండలంలోని సుందిళ్ల గ్రామ శివారులో డంపింగ్ యార్డ్ కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ నిర్దేశించిన స్థలంలో డంపింగ్ యార్డ్ త్వరితగతిన ఏర్పాటు చేసే దిశగా అవసరమైన ప్రతిపాదనలు రూపొందించి, ఆమోదం పొందాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర్, ఎస్ఈ చిన్నారావు, పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, తహశీల్దార్ కుమారస్వామి, సంబంధిత అధికారులు తదితరులున్నారు.




# ఆత్మకు ఆసరా పింఛన్

**- మూడేళ్లుగా మృతురాలు ఖాతాలో పింఛన్ డబ్బులు జమా**

**- పర్యవేక్షించని పంచాయతీ అధికారులు**

**- అర్హులకందనీ ఆసరా పింఛన్ - ప్రభుత్వ ధనం పక్కదారి**







**కోనరావుపేట,ప్రభాతవార్త:** అర్హులందరికీ ఆసరా వర్తింపజేయాల్సిన అధికారులు ఆత్మలకు పింఛన్‌లు అందజేస్తున్నారు. అర్హులైనా వారు చెప్పులరిగేలా ఆఫీస్‌ల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోని అధికారులు, ఏకంగా మూడేళ్లుగా మృతి చెందిన వృద్ధురాలు ఖాతాలో ఆసరా పింఛన్ డబ్బులను జమా చేస్తున్నారు. ప్రతి నెల మరణించిన వారి వివరాలు సేకరించాల్సిన గ్రామ పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంతోనే ప్రభుత్వం ధనం పక్కదారి పట్టింది. పర్యవేక్షించాల్సిన అధికారుల నిర్లక్ష్యానికి ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతుంది. అలాంటి సంఘటన కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన సైండ్ల శాంతమ్మ మూడేళ్ల క్రితం మృతి చెందింది. కాగా అప్పటి నుంచి మృతురాలు బ్యాంక్ ఖాతాలో ప్రతి నెల రూ.2016లు జమా అవుతున్నాయి. 2014 నుంచి ఇప్పటి వరకు ఆమె ఖాతాలో ఆసరా పింఛన్ పథకం పేరిట పింఛన్ డబ్బులు జమా అవుతున్నాయి. ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్యంతోనే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయి. నెల నెల మృతి చెందిన వివరాలను జిల్లా అధికారులకు,మండలాధికారులు నివేదిక ఇవ్వాల్సిన పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంతోనే పింఛన్‌దారు మృతి చెందిన ఖాతాలో డబ్బులు జమా అవుతున్నాయి. అయితే మృతురాలు మాత్రం ఇక్కడ ఉండకుండా వారి బంధువుల ఇల్లు సనుగులలో నివాసం ఉంటుంది. కానీ ప్రతి నెలల నాగారం గ్రామం నుంచి మాత్రమే పింఛన్ పొందుతుంది. మూడేళ్ల క్రితం శాంతమ్మ చనిపోయినప్పటికీ, గుర్తించకుండా పంచాయతీ అధికారులు నెల నెల పింఛన్ డబ్బులు ఖాతాలో జమా చేస్తున్నారు. ఇలాంటి వారు మండలంలో ఉన్నప్పటికి అధికారుల గుర్తించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ విషయమై ఎంపీడీవో రామకృష్ణ వివరణ కోరగా, పింఛన్ డబ్బులు జమా అయ్యే విషయం తెలియదన్నారు. మృతురాలు ఇక్కడ ఉంటే గుర్తించే వారమనీ, వేరే గ్రామంలో ఉంటే ఎలా గుర్తిస్తామన్నారు. ఇప్పుడు తెలిసిందనీ, వెంటనే పింఛన్ డబ్బులు జమా కాకుండా చర్యలు తీసుకుంటామని చెప్పడం విశేషం.

# గురుకులాలలో పరిశుభ్రత, విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- విద్యార్థులు అనారోగ్యం బారిన పడకుండ జాగ్రత్తలు తీసుకోవాలి**

**- మెనూ ప్రకారం రుచి, శుచికరమైన భోజనం పెట్టాలి**

**- ప్రభుత్వ బాలికల బిసి వసతి గృహ హెచ్‌డబ్ల్యూఓ కళ్యాణి సస్పెన్షన్**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 18, ప్రభాతవార్త:** ప్రభుత్వ వసతి గృహాలు, గురుకులాలలో పరిశుభ్రతతో పాటు విద్యార్థినీ, విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి గురుకులాల ప్రిన్సిపాల్‌లు, వసతి గృహాల సంక్షేమ అధికారులను ఆదేశించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతానగర్ ప్రభుత్వ వెనుకబడిన బాలికల హాస్టల్‌ను జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమితో కలిసి హాస్టల్‌లోని వంట గదులు, వాష్ రూంలలో పరిశుభ్రతను పరిశీలించారు. స్టోర్ రూం, స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రీజర్ సౌకర్యం ఉందా..?మినరల్ వాటర్ అందుబాటులో ఉందా, దుప్పట్లు, యూనిపాంల పంపిణీ చేశారా..?మెను ప్రకారం భోజనం పెడుతున్నారా అంటూ కలెక్టర్ ప్రశ్నించారు. హాస్టల్





పరిసరాలను పరిశీలిస్తూ కొత్తగా పేయింట్ వేయించాలని స్పెషల్ ఆఫీసర్, లేబర్ ఆఫీసర్ రఫీని కలెక్టర్ ఆదేశించారు. ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు, మ్యాట్, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని చెప్పారు. ప్రస్తుతం హాస్టల్‌లో 55 మంది విద్యార్థులు ఉన్నారని వీరి సంఖ్యను 100కు పెంచడంపై దృష్టి సారించాలన్నారు.

**వసతి గృహ అధికారినిపై వేటు...** కలెక్టర్ సిరిసిల్ల ప్రభుత్వ బాలికల బిసి వసతి గృహాన్ని తనిఖీ చేస్తున్న సమయంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ హెచ్‌డబ్ల్యూఓ కళ్యాణి విధుల్లో లేకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తు అనుమతి లేకుండ విధులకు గైర్హాజరైన కళ్యాణిని సస్పెండ్ చేయాలని సంబందిత అదిఆకారులను ఆదేశించారు. ఆమె స్థానంలో మరో మహిళా అధికారినికి ఇంచార్జి బాధ్యతలు అప్పగించాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా ఇంచార్జి మైనారిటీ ఆఫీసర్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ బి గంగయ్య, స్పెషల్ అధికారి సర్వర్ మియా, ప్రత్యేక అధికారులు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కొంరయ్య, రఫీ తదితరులు ఉన్నారు.


వార్త

విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, బీర్‌పూర్, భీమారం
పెద్దపల్లి జిల్లా : ధర్మారం
సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్, కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్, హుజూరాబాద్ రూరల్, సైదాపూర్, గన్నేరువరం

సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364